
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 224 | బుధవారం 01-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

- ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు
- అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు
- మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత

తిరువనంతపురం,
కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య

-మిగతా 2 లో

## మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

### ప్రజాస్వామ్య పద్ధతిలో మూసీ పునరుజ్జీవం పనులు

- 15 రోజులు ప్రజాభిప్రాయాలు స్వీకరిస్తాం
- వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాం
- విలువైన సూచనలిచ్చిన వారితో 'సబ్ కమిటీ' సమావేశం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్
మూసీ పునరుజ్జీవం పనులను ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం, మూసీ క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మెన్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మూసీ క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, మంత్రి పొన్నం ప్రభా కర్‌తో కలిసి మూసీ పునరుజ్జీవం పనుల పురోగతిపై అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ మూసీనది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయ పనులకు మార్చి 28న శంకుస్థాపన చేశామని తెలిపారు. అప్పటి నుంచి మూసీ ఫేస్-1, ఫేస్-2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన

-మిగతా 2 లో



## గుజరాత్ టైటాన్స్‌పై పంజాబ్ కింగ్స్ విక్టరీ

- 3 వికెట్ల తేడాతో విజయం సాధించిన పంజాబ్
- అజేయ హాఫ్ సెంచరీ చేసిన కూపర్ కన్నోలీ
- బౌలింగ్‌లో రాణించిన ప్రసిధ్ కృష్ణ

న్యూ ఛండీగడ్:
ఐపిఎల్ సీజన్-19లో పంజాబ్ కింగ్స్ బోణీ కొట్టింది. మహరాజ యదవింద్రసింగ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ జట్టు మూడు వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తుచేసింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 162 పరుగులు చేయగా.. అనంతరం పంజాబ్ కింగ్స్ 19.1ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 165పరుగులు చేసి విజయం సాధించింది. ఛేదనలో భాగంగా పంజాబ్ కింగ్ బ్యాటర్ కూపర్ కనోలీ(72నాటౌట్) చివరి వరకు క్రీజ్‌లో ఆ జట్టుకు విజయాన్నందించాడు. ప్రభ్ సిమ్రన్(37), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(17) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. గుజరాత్ బౌలర్లు ప్రసిధ్ కృష్ణకు మూడు,

-మిగతా 2 లో




## బెంగాలీలను బీజేపీ అవమానం చేస్తోంది

- నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి
- సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం

కోల్‌కతా,
భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను

-మిగతా 2 లో





## న్యూక్లియర్ రేస్!

- పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో అణ్వాయుధాల కోసం పోటాపోటీ
- అణు విధానంపై మారుతున్న ప్రపంచ దేశాల వైఖరి
- రక్షణ కవచంగా అణ్వాయుధాలను వాడుకోవాలని యోచన

న్యూఢిల్లీ,
ఏడాది కాలంలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ రెండుసార్లు దాడి చేశాయి. ఈ రెండు దాడులకు మూల కారణం ఇరాన్‌కు అణ్వాయుధాలను తయారుచేయగల సామర్థ్యం ఉండడమే. దీన్ని అమెరికా, ఇజ్రాయెల్ రెండూ ముప్పుగా పరిగణిస్తున్నాయి. ఇరాన్‌లో ఇప్పుడు ఐదవ వారంలోకి ప్రవేశించిన, ముగింపు కనిపించని సైనిక దాడి

-మిగతా 2 లో



## ఇస్ఫహాన్‌పై బాంబుల వర్షం

- బంకర్ బస్టర్లతో అమెరికా విధ్వంసం
- దుబాయ్‌లో కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ దాడి
- హార్ముజ్‌లో టోల్ వసూలుకు ఇరాన్ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదముద్ర
- 'ధైర్యం చూపండి..చమురు తెచ్చుకోండి' : రెచ్చగొడుతున్న ట్రంప్
- అమెరికా అధ్యక్షుల మెహర్బానీ కోసం గల్ఫ్ దేశాల వెంపర్లాట

టెహ్రాన్:
ఇరాన్‌లో అణుకేంద్రాలు కలిగి ఉన్న కీలక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా బాంబుల వర్షం కురిపించింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై 2వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో భీకర స్థాయిలో విరుచుకుపడింది. దీంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. అమెరికా అధికారులను ఉటంకిస్తూ 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఈ విషయాన్ని పేర్కొంది. మరోపక్క ఈ దాడికి సంబంధించిన వీడియోను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 'ట్రూత్ సోషల్'లో పోస్టు చేశారు. దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణ ఇవ్వలేదు. అయితే, ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా- ఇజ్రాయిల్ దాడులకు పాల్పడ్డాయని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

-మిగతా 2 లో

## అనూహ్య రెడ్డి గొప్ప సంఘ సేవకురాలు

### పాశం యాదగిరి ప్రశంస





హైదరాబాద్/ సామాజిక తెలంగాణ న్యూస్ /మార్చి 31
బడుగు బలహీన వర్గాలకు అనూహ్య రెడ్డి చేసే సేవలు చాలా గొప్పవని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం అయిలమ్మ గ్యాలరీలో కళాబంధు డాక్టర్ పి అనూహ్య రెడ్డి కి చినుకు కల్చరల్ సొసైటీ,తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ నాగార్జున యూనివర్సిటీ తో కోవిదా ఆర్ట్స్ అండ్ అకాడమీ మధ్య కళారంగ విషయమై కుదిరిన అవగాహన ఒప్పందం సందర్భంగా, ఆమెకు చినుకు కల్చరల్ కమిటీ తరఫున ఈ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సన్మాన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ సాధన ప్రముఖ నాయకులు సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి కళాబంధు పి అనూహ్య రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సామాజిక సేవలకు వెలకట్టలేని సేవలు అందించారని, అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్తగా టాలీవుడ్ ప్రొడ్యూసర్ గా, స్టైలిష్ గా బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిలిచారని కొనియాడారు. ఆమె కళలకు చేస్తున్న సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ నాగార్జున యూనివర్సిటీ లలిత కళల అభివృద్ధికి సంరక్షణకు కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీతో ఒప్పందం చేసుకోవడం చాలా అరుదైన విషయమని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జానపద కళాకారుల ప్రయోజనాలను ఆ కళలను పరిరక్షించడానికి ఆమె మరింత ముందుకు వెళ్లాలని,

-మిగతా 2 లో

## వ్యాక్సిన్ వలన మహిళల లో క్యాన్సర్ నివారిస్తుంది

### డిఎంహెచ్ వో డాక్టర్ లలిత దేవి




శివరాంపల్లి/ రంగారెడ్డి జిల్లా// సామాజిక తెలంగాణ న్యూస్/ మార్చ్ 31
హెచ్ పి వి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా డాక్టర్ లలితా దేవి తెలిపారు. ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సాధారణంగా వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి నివారించడానికి వాడతారని తెలిపారు హెచ్ పి వి అనే వైరస్ వల్ల వచ్చే ఇతర క్యాన్సర్లను తగ్గిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యాన్ని రక్షిస్తుందని, 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమైనది .ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినది .జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి కోరారు.

## ఐదు రోజులు వానలు

- ఉదయం ఉక్కపోత సాయంత్రం ఈదురుగాలులు
- రాష్ట్రంలో ఆరెంజ్ అలర్ట్ జారీ : వాతావరణ శాఖ

హైదరాబాద్
ద్రోణి, గాలి అనిశ్చితితో పాటు ఉపరితల చక్రవాకం ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాలకు బుధవారం ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందనీ, రాత్రి వేళల్లో ఉక్కపోత వాతావరణం ఉంటుందని పేర్కొంది



## ఉచిత బస్సుతో మహిళలకు మేలు

- పదివేల కోట్లు ఆదాచేసిన మహిళలు
- ఆర్టీసీ అభివృద్ధికి అనేక చర్యలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,
తెలంగాణ ప్రజా భవన్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ప్రగతిపై కీలక ప్రకటన చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన మహాలక్ష్మి

-మిగతా 2 లో

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

మొదటి తరువాయి

జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

## బెంగాలీలను బీజేపీ అవమానం చేస్తోంది

మొదటి తరువాయి

ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటాయని ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టా÷-గ్గ÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ పక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్‌సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోదని అన్నారు.

## మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

మొదటి తరువాయి

రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో ఎబరఱతీసషఏస్త్రఝఱశ్రీ.షశీఎ మెయిల్ ఐడీ ద్వారా ప్రజల అభిప్రాయాలను స్వీకరిస్తామని తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను వ్యక్తం చేసిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సంప్రదింపులు చేస్తారని తెలిపారు. డిఫెన్స్ భూములు, మూసీ బాధితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్‌తో మాట్లాడటం ఇలా ఎక్కడికక్కడ పనులను విభజన చేసుకుని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి, యావత్ క్యాబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకుని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని చెప్పారు. అందరి జీవితాల్లో ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలవబోతోందని సూచించారు. అధికారులకు ఎలాంటి సలహాలు, సూచనలతోపాటు ఏ ఇతర అవసరాలున్నప్పటికీ మూసీ సబ్ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు. ఆ కమిటీ సభ్యులు 24 గంటలపాటు అందుబాటులో ఉంటారని చెప్పారు. సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినరు కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మనుచౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్ఫహాన్‌పై బాంబుల వర్షం

మొదటి తరువాయి

దాడుల నేపథ్యంలో ఈ ప్రాంతంలో వరుస పేలుళ్లు చోటుచేసుకోగా భారీగా మంటలు ఎగసిపడ్డాయి. దీనిపై ఇరాన్ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా.. ఇరాన్ సుమారు 540 కిలోల యురేనియం నిల్వలను ఇస్ఫహాన్‌లో ఓ భూగర్భ కేంద్రానికి తరలించినట్టు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు.. తమతో ఒప్పందం కుదుర్చుకోకపోతే..ఇరాన్‌లో భారీ విధ్వంసాన్ని సృష్టిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇక్కడ భారీఎత్తున దాడులు జరగుతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను కూల్చేశాం: ఐఆర్‌జీసీ**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా తయారుచేసిన ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయి. ఐఆర్‌జీసీ అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఇస్ఫహాన్ ప్రాంతంలో ఎగురుతున్న ఈ డ్రోన్‌ను ధ్వంసం చేసినట్టు ఐఆర్‌జీసీ వర్గాలు పేర్కొన్నాయి.

**హార్ముజ్‌లో టోల్ వసూల్ : ఇరాన్ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదముద్ర**

ప్రపంచంలోనే అత్యంత కీలకమైన సముద్రమార్గాల్లో ఒకటైన హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై టోల్ వసూలుకు ఇరాన్ పార్లమెంట్ గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి హార్ముజ్ నిర్వహణ ప్రణాళికకు పార్లమెంటరీ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం ఈ మార్గం గుండా ప్రయాణించే నౌకలు ఇకపై ఇరాన్ కరెన్సీ 'రియాల్' రూపంలో టోల్ చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రణాళికలో భాగంగా ఆర్థికపరమైన అంశాలే కాకుండా, జలసంధి భద్రత, పర్యావరణ పరిరక్షణ, నౌకల భద్రత బాధ్యతలను ఇరాన్ తన పరిధిలోకి తీసుకుంది. అమెరికా-ఇజ్రాయిల్ నౌకలు ఈ జలసంధి గుండా ప్రయాణించడాన్ని ఇరాన్ పార్లమెంట్ పూర్తిగా నిషేధించింది. అలాగే ఇరాన్‌పై ఏకపక్షంగా ఆంక్షలు విధించే దేశాల నౌకలకు కూడా అనుమతి నిరాకరించాలని నిర్ణయించింది. ఈ వ్యూహాత్మక జలసంధిపై తన సార్వభౌమత్వాన్ని చాటుకుంటూనే ఆదాయాన్ని పెంచుకోవాలని ఇరాన్ యోచిస్తోంది. ప్రపంచ ముడిచమురు సరఫరాలో ఐదో వంతు జరిగే ఈ మార్గం అంతర్జాతీయ జలాల పరిధిలోకి వస్తుందని అమెరికా సహా పలు దేశాలు చెబుతున్నాయి. అక్కడ టోల్ వసూలుకు ఇరాన్‌కు చట్టబద్ధత లేదని పేర్కొంటున్నాయి.

# గుజరాత్ టైటాన్స్‌పై పంజాబ్ కింగ్స్ విక్టరీ

మొదటి తరువాయి

రబాడా, అశోక్ శర్మ, రషీద్ ఖాన్, సుందర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అంతకుముందు పంజాబ్ కింగ్స్ బౌలర్లు వ్యాషక్, చాహల్ దెబ్బకు గుజరాత్ టైటాన్స్ స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. 2025 సీజన్ రన్నరప్ పంజాబ్ బౌలర్లు ప్రారంభం నుంచే గుజరాత్ బ్యాటర్లను కట్టడి చేశారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39), జోస్ బట్లర్ (38) మాత్రమే రాణించడంతో గుజరాత్ ఆమాత్రమైనా స్కోర్ చేయగల్గింది. బట్లర్ ఔటయ్యాక గుజరాత్ బ్యాటర్లు తేలిపోయారు. ఓపెనర్లు సాయి సుదర్శన్(13), శుభ్‌మన్ గిల్(39)లు రాణించినా.. సొంత మైదానంలో పంజాబ్ కింగ్స్ బౌలర్ల ధాటికి గుజరాత్ మిడిలార్డర్ తేలిపోయింది. సాయి సుదర్శన్‌ను ఔట్ చేసిన యాన్సెన్ తొలి బ్రేక్ ఇవ్వగా.. జోస్ బట్లర్(38)తో కలిసి గిల్ ఆదుకునే ప్రయత్నం చేశాడు. కానీ, చాహల్ ఓవర్లో గిల్ ఔటవ్వడంతో వీరి భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం గ్లెన్ ఫిలిప్స్(25) మెరుపు బ్యాటింగ్‌తో అలరించి స్కోర్‌బోర్డును ఉరికించాడు. అయితే.. విజరుకుమార్ ఓవర్లో అతడు అర్ష్‌దీప్ చేతికి చిక్కగా.. చాహల్ బౌలింగ్‌లో సిక్సర్‌కు యత్నించిన బట్లర్ బౌండరీ లైన్ వద్ద బార్ట్‌లెట్ క్యాచ్ అందుకోవడంతో వెనుదిరిగాడు. ఆ తర్వాత పంజాబ్ బౌలర్లు మరింత కట్టుదిట్టంగా



బంతులు విసిరి వాషింగ్టన్ సుందర్(18), షారుక్ ఖాన్(4), రాహుల్ తెవాటియా (11నాటౌట్)కు బ్యాటింగ్‌కు అడ్డుగా నిలిచారు.. దీంతో గుజరాత్ 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది.

స్కోర్‌బోర్డు...

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాయి సుదర్శన్ (సి)శ్రేయస్ (బి)యాన్సెన్ 13, గిల్ (సి)కనోలే (బి)చాహల్ 39, బట్లర్ (సి)బార్ట్‌లెట్ (బి)చాహల్ 38, ఫిలిప్స్ (సి)యాన్సెన్ (బి)వ్యాషక్ 25, సుందర్ (సి)అర్ష్‌దీప్ (బి)వ్యాషక్ 18, షారుక్ ఖాన్ (సి)అర్ష్‌దీప్ (బి)వ్యాషక్ 4, తెవాటియా (నాటౌట్) 11, రషీద్ ఖాన్ (నాటౌట్) 0, అదనం 14. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 162పరుగులు.

వికెట్ల పతనం: 1/37, 2/83, 3/119, 4/129, 5/144, 6/150.

బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-42-0, బార్ట్‌లెట్ 4-0-36-0, యాన్సెన్ 4-0-20-1, వ్యాషక్ 4-0-34-3, చాహల్ 4-0-28-2.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రియాన్ష్ ఆర్యా (సి)అశోక్ శర్మ (బి)రబడా 7, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (సి)ప్రసిద్ కృష్ణ (బి)రషీద్ ఖాన్ 37, కనోలే (నాటౌట్) 72, శ్రేయస్ అయ్యర్ (సి)సుందర్ (బి)ప్రసిధ్ 18, వధేరా (సి)గిల్ (బి)సుందర్ 3, శశాంక్ సింగ్ (సి)బట్లర్ (బి)ప్రసిధ్ కృష్ణ 4, స్టొయినీస్ (సి)రషీద్ ఖాన్ (బి)ప్రసిధ్ కృష్ణ 0, యాన్సెన్ (సి)గిల్ (బి)అశోక్ శర్మ 9, బార్ట్‌లెట్(నాటౌట్) 11, అదనం 4. (19.1ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 165పరుగులు.

వికెట్ల పతనం: 1/7, 2/83, 3/110, 4/113, 5/118, 6/118, 7/144.

బౌలింగ్: సిరాజ్ 2-0-15-0, రబడా 3-0-34-1, అశోక్ శర్మ 3-0-31-1, రషీద్ ఖాన్ 4-0-29-1, సుందర్ 3.1-0-27-1, ప్రసిధ్ కృష్ణ 4-0-29-3.

# న్యూక్లియర్ రేస్!

మొదటి తరువాయి

ప్రపంచవ్యాప్తంగా అణు పోటీ అనే భూతాన్ని చెరవిముక్తి చేసినట్లుగా కనిపిస్తున్నది. పాలన మార్పు, అణు కార్యక్రమం ముగింపును తెచ్చే ఉద్దేశంతో ఇరాన్‌పై జరిగిన దాడులు యూరప్ నుంచి తూర్పు ఆసియా వరకు అన్ని దేశాలు ఇప్పుడు తమ అణు విధానంపై పునరాలోచించే పరిస్థితిని కల్పించాయి. శక్తివంతమైన మిత్రదేశాలపై ఆధారపడే బదులు సొంతంగా అణ్వాయుధాలు నిర్మించుకోవాలని చాలా దేశాలు యోచిస్తున్నాయి.

ఒకప్పుడు అమెరికా అణు ఛత్రం కింద తాము సురక్షితమని భావించిన దేశాలు ఇప్పుడు అధ్యక్షుడు ట్రంప్ పాలనలో అమెరికా తీసుకునే నిర్ణయాలు అనూహ్యంగా ఉన్న నేపథ్యంలో సొంత ప్రత్యామ్నాయాలపైనే ఆధారపడేందుకు మొగ్గుచూపుతున్నాయి. అణ్వాయుధాల దాడికి గురైన ఏకైక దేశమైన శాంతికాముక జపాన్ సైతం ఇప్పుడు సొంతంగా అణ్వాయుధాల నిర్మాణం గురించి ఆలోచిస్తున్నది. చైనా, రష్యాతో పోటీపడాలని అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన ఆదేశాలతో 33 ఏండ్ల విరామం తర్వాత తాను కూడా అణు పరీక్ష



పునరుద్ధరించాలన్న ఆసక్తిని గత నవంబర్‌లో అమెరికా వ్యక్తం చేసింది.

**ఇరాన్ యుద్ధంతో ఆందోళనలు**

ఇరాన్ అణ్వాయుధాన్ని సంపాదించుకుంటే తాము కూడా అణ్వాయుధ సామర్థ్యాన్ని సాధిస్తామని సౌదీ అధికారులు చాలాకాలంగా చెబుతున్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లో పాక్, సౌదీ ఓ రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. తమ అణ్వాయుధాలు అవసరమైతే సౌదీకి కూడా అందుబాటులో ఉంటాయని పాక్ ఆ తర్వాత ప్రకటించింది. మరో పక్క నాటో సభ్య దేశమైన తుర్కియే తన సొంత అణు నిరోధక శక్తి కోసం అన్వేషిస్తున్నది. ఇరాన్ మరింత బలపడితే ఈ ప్రాంతంలోని అధికార సమతుల్యతను దెబ్బతీస్తుందన్న భయమే తుర్కియే ఆందోళనకు కారణం. లిబియా, ఉక్రెయిన్ విషయంలో చూసినట్లుగా అణ్వాయుధ కవచం లేని దేశాలు దాడుల నుంచి అధిక ప్రమాదాన్ని ఎలా ఎదుర్కొంటాయో ఇరాన్‌పై జరిగిన దాడి తెలియచేస్తుంది. అణ్వాయుధాలు కలగి ఉండటం ఇంటి గేటు దగ్గర ఒక డాబర్‌మాన్ శునకాన్ని కాపలాగా ఉంచుకోవడం లాంటిది. చొరబాటుదారులను భయపెట్టి తరిమివేయడానికి అది బాగా పనిచేస్తుంది. అణ్వాయుధాల నిల్వలను కలిగి ఉన్న ఉత్తర కొరియా సరిగ్గా ఇదే కారణంతో బాహ్య జోక్యాన్ని చాలా వరకు నిరోధించగలిగిందని నిపుణులు తెలిపారు.

# అనూహ్య రెడ్డి గొప్ప సంఘ సేవకురాలు

మొదటి తరువాయి

ఈ సందర్భంలో తాను ఒక యూనివర్సిటీని తెలంగాణలో ఏర్పాటు చేయాలని,అందుకుగాను తన వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ సభకు చినుకు కల్చరల్ సొసైటీ ఫౌండర్ రైటర్ అండ్ మోటివేటర్ పి ఎన్ మూర్తి, కవి తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఎన్ మూర్తి మాట్లాడుతూ కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ కన్న కలలు సకారం అవ్వటానికి కారణం ఆమె పట్టుదల, ఆమె సంకల్పం అని చెప్పారు. ఆమె కృషి కి చినుకు వెన్నంటి ఉంటుందని, చినుకు గురువులు కమిటీ సభ్యులు ఆమెకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైన అతిథి వర్ధన్నపేట పొన్నాల శ్రీరాములు ఆమె కృషికి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా భూపతి వెంకటేశ్వర్లు ఆమె కృషిని ప్రశంసిస్తూ కవితను చదివి వినిపించారు.

ఈ సభలో ప్రసంగించిన కళాబందు డాక్టర్ అనూహ్య రెడ్డి తాను ఏ ఏ విషయములై నాగార్జున యూనివర్సిటీ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది వివరించారు. ఇకపై నాగార్జున యూనివర్సిటీ నిర్వహించే కళా ప్రదర్శనలను సాహిత్య పరిశోధనలు కళా సంరక్షణలో తన వంతు పాత్ర నిర్వహించి భారతీయ సనాతన సంప్రదాయ కళలను పరిరక్షించడానికి కంకణ బద్ధులై ఉన్నానని తెలియజేశారు. తన సంకల్పాన్ని నెరవేర్చడంలో కృషిచేసిన సంగీత నాట్య గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ కె గంగాధర్ రెక్టార్ ప్రొఫెసర్ శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి సింహాచలం ప్రొఫెసర్ ఎల్ ఉదయ్ కుమార్ ప్రొఫెసర్ మురళీమోహన్ ప్రొఫెసర్ మంజుల సహాయ సహకారాలు ఈ ఒప్పందం కుదరడంలో సంపూర్ణంగా సహకరించారు , వారికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలను సభ ముఖంగా తెలియజేశారు. రాబోయే కాలంలో కళాకారులకు పెన్షన్ విషయంలో, సిసిఆర్టి స్కాలర్షిప్ విషయాలలో, మన వరకు రాని అనేక ప్రభుత్వ కళా నిధులను రాబట్టడంలో కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ సంపూర్ణంగా కృషి చేస్తుందని తెలియజేశారు. అనంతరం కళాబంధు అనూహ్య రెడ్డిని చినుకు కల్చరల్ సొసైటీ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన గురు సన్మానంలో చినుకు కల్చరల్ సొసైటీ ప్రిన్సిపాల్ ఏ అనుదీప్తి, వర్కింగ్ ప్రిన్సిపాల్ జి లావణ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ డి రాధిక శ్రీనివాస్ కే రామలక్ష్మి పి లక్ష్మీదేవి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కే రమాదేవి, ఆశాజ్యోతి, స్వర్ణలత, సౌజన్య, వరుణ్ శర్మ తదితరులను కళాబందు డాక్టర్ పి అనూహ్య రెడ్డి సన్మానించారు.

ఈ సందర్భంగా కోవిద ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరించారు.


# ఉచిత బస్సుతో మహిళలకు మేలు

మొదటి తరువాయి

పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. దాదాపు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికులను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా, వారిని ఆర్టీసీకి యజమానులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 లక్షల మంది మహిళలే ఉంటున్నారని.. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని మంత్రి పొన్నం తెలిపారు. ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ఆయన ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని, యూనియన్ల పేరుతో రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్టీసీయే లైఫ్ లైన్ అని ప్రజల రవాణా అవసరాలను తీర్చడంలో ఆర్టీసీ అగ్రస్థానంలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా కొత్త రూట్లు, కొత్త బస్సులు , బస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమంపై స్పందిస్తూ.. బకాయిలను తీరుస్తున్నామని, యూనియన్ల ఏర్పాటు, ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి పొన్నం వెల్లడించారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహా అభియాన్ - 2026 కార్యక్రమం

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగంటి భరత్ ప్రసాద్**
**జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు**
**జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు**
**జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి**
**చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కుర్మయ్య**



వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ
చిన్నంబావి మండల కేంద్రంలోని ప్రశిక్షణా శిబిరంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నరేందర్ రావు, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఇలాంటి శిక్షణా శిబిరాలు కీలకమని పేర్కొన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతం ప్రకారం సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు మాటల్లో మాత్రమే కాకుండా ప్రజల మధ్య పనిచేసి అమలు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణకు ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ముందుండాలని నాయకులు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు ముఖ్యపాత్ర పోషించాలని పేర్కొన్నారు. శిక్షణా తరగతులలో భాగంగా పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, కార్యాచరణ విధానం, సోషల్ మీడియా వినియోగం, ఎన్నికల వ్యూహాలు, ప్రజలతో అనుసంధానం వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ శిబిరం కార్యకర్తలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, వనపర్తి ఓబీసీ మోర్చా కార్యదర్శి మేకల చెన్నయ్య, సత్యరెడ్డి, సుగుణమ్మ, కేతురు బుడ్డన్న, జైలాల్, శివుడు, గణేష్ రెడ్డి, సంపత్ కుమార్, సాయి ప్రణీత్ గౌడ్, జింకల కిరణ్, దాసరి నారాయణ, వెంకటయ్య, శివ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక బిజెపి నాయకులు సమన్వయంతో పనిచేసి శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# డిజిపి శివధర్ రెడ్డి ఐపీఎస్ చేతుల మీదుగా పోలీస్ వెల్ఫేర్ ఫ్యూయల్ స్టేషన్ ప్రారంభం




మార్చ్ 31 బేగంపేట్ (సామాజిక తెలంగాణ)
తెలంగాణ పోలీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేగంపేట్ లో నూతన పెట్రోల్ బంకను రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీధర్ రెడ్డి ఐపీఎస్ సోమవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ రివిజన్స్ అండ్ లాజిస్టిక్స్ ఐజిపి గజరావు భూపాల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఫ్యూయల్ స్టేషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని అందించే లక్ష్యంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసిఎల్) భాగస్వామ్యంతో ఈ పెట్రోల్ బంక్ ను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ఏప్రిల్ 1 నుంచి ఈ పెట్రోల్ బంక్ సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు

# బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న శ్రీ కుర్మాచల సీతారామచంద్రస్వామి ఆలయం

**సర్పంచ్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో వేగంగా ఏర్పాట్లు**
**భక్తులకు అన్ని సౌకర్యాలు సిద్ధం**
**గ్రామస్థుల చురుకైన భాగస్వామ్యం**
**సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం**



సామాజిక తెలంగాణ
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ కుర్మాచల సీతారామచంద్ర స్వామి మహోత్సవాలను పురస్కరించుకొని గ్రామం మొత్తం భక్తి శ్రద్ధలతో కళకళలాడుతోంది. ఈ మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ సర్పంచ్ ముద్దం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరిచి, ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో, రంగురంగులతో అలంకరిస్తున్నారు. మహోత్సవాల రోజుల్లో గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించేలా మారేలా చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు దూరదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చుతున్నారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు, ప్రసాదం పంపిణీ వంటి ఏర్పాట్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భద్రత చర్యలు కూడా కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. గ్రామ యువత, వాలంటీర్లు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముద్దం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామస్థుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు నియమాలను పాటిస్తూ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన కోరారు.
మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు, భజనలు, హరికథలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం వంటి పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ వేడుకలు గ్రామానికి ఆధ్యాత్మిక వైభవాన్ని తీసుకురావడంతో పాటు సామాజిక ఐక్యతను కూడా బలోపేతం చేస్తాయని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజలంతా ఒకటిగా కలిసి ఈ మహోత్సవాలను ఘన విజయవంతం చేసేందుకు కృషి చేస్తుండటం విశేషం. ఆయన అన్నారు.

# డబ్బా గ్రామ ప్రజలకు తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా డీఫ్రిజిరేటర్ అందజేత




జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి:
జగిత్యాల జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం,డబ్బా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజల అత్యవసర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన డీఫ్రిజిరేటర్‌ను ఎస్సై నవీన్ కుమార్ ప్రారంభించారు. ఈ డీఫ్రిజిరేటర్‌ను రాపెల్లి రామకృష్ణ, లక్ష్మి దంపతులు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా స్వంత ఖర్చులతో అందించడం విశేషం. గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుప్పాల లక్ష్మి మహేష్, ఉపసర్పంచ్ రాపెల్లి మహేష్, గ్రామ కార్యదర్శి రవళి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నేడే అంకమ్మ జాతర



**అంబరాన్ని తాకేలా. ఐదు రోజుల జాతర..**
**అధికంగా పాల్గొననున్న,ప్రజా ప్రతినిదులు,ప్రజలు, భక్తులు ...**
**రెండు తెలుగు రాష్ట్రాల నుండి అశేషంగా పాల్గొననున్న భక్తులు.**
**ఐదు రోజులు మినీ మేడారంగా మారనున్న అన్నారుగూడెం..**
**భక్తుల సౌకర్యార్థం హెల్త్ మరియు సంరక్షణ క్యాంపులు ఏర్పాటు..**
**పోలీస్ బందోబస్తు, జాతర వారియర్స్ టీం నిత్యం పర్యవేక్షణ.**
**దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు వెల్లడి ...**




తల్లాడ మార్చి 31, సామాజిక తెలంగాణ న్యూస్.
తల్లాడ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్నారుగూడెం గ్రామంలో తల్లాడ మాజీ ఎంపీపీ, మరియు అంకమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో ప్రతి సంవత్సరం అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ ల జాతర అంబరాన్ని తాకేలా ఐదు రోజులు జరిగే సంగతి అందరికీ విధితమే. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఏప్రిల్ 1 వ తారీకు నుండి 5 వ తారీకు వరకు అనగా బుధవారం నుండి ఆదివారం వరకు 1 వ తారీకు ఉదయం మంగళ తోరణాలు, తోరణ పాకు కట్టుట, విఘ్నేశ్వర పూజ కార్యక్రమం, సాయంత్రం 9.0 గంటలకు అమ్మవార్ల ఊరేగింపు. 2 వ తారీకు అమ్మవార్లను ఉయ్యాల ఊపుట,రాత్రి జల బిందెలతో ఊరేగింపు కార్యక్రమం. 3 వ తారీకు కుంకుమ పూజ,అన్నదాన కార్యక్రమం,రాత్రి పూల కప్పెర ఊరేగింపు. 4 వ తారీకు కుంకుమార్చన,గోత్ర నామాలతో పూజలు,బోనాలు సమర్పణ,వాహన పూజ,అన్నదాన కార్యక్రమం,సాయంత్రం గండ దీపములు. 5 వ తారీకు ఉదయం అమ్మ వార్ల దివ్య దర్శనం,మొక్కలు తీర్చుట,అన్నదాన కార్యక్రమం,మధ్యాహ్నం అత్యధిక ప్రభలతో ఊరేగింపు, అదే విధంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు,హైదరా బాద్ మ్యూజికల్ హిట్స్ సినీ పాప్ సింగర్స్ తో కార్యక్రమం,డ్యాన్స్ పోటీలు,పాటల పోటీలు,మరెన్నో వినోదాత్మక కార్యక్రమాలతో ఈ జాతర జరుగును. ఈ జాతర సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతాయని కావున భక్తులు ఈ ఐదు రోజులు జరిగే అంకమ్మ జాతరలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని దేవాలయ కమిటీ చైర్మన్,తల్లాడ మాజీ ఎంపీపీ

# ముస్లిం స్మశాన వాటిక లొ కంప చెట్లను తొలగించాలి

**మున్సిపాలిటీ ప్రహరీ గోడను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**
**బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండీ నాజీమ్**



భువనగిరి,మార్చ్ 31 సామాజిక తెలంగాణ
భువనగిరి,పట్టణం లోని 27,వ వార్డు జలీల్ పుర లొ ఉన్న ముస్లిం స్మశాన వాటికలొ కంప చెట్లను తొలగించి,ప్రహరీ గోడను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ మేనేజర్ వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండీ నాజీమ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతు స్మశాన వాటికలో,పిచ్చి చెట్లు మరియు కంప చెట్లు పెద్ద గా ఉండడం,ఎవరైనా వలన చనిపోతే దహన సంస్కా రాలు చేయడానికి చాలా ఇబ్బందులు ఎదురుకుం టున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సం,క్రితం స్మశాన,వాటికను శుభ్రం మున్సిపాలిటీ వారు చెట్లను తొలగించి,పారిశుధ్య పనులు నిర్వహించే వారని అన్నారు. ఆ తరువాత,మొన్న జరిగిన రంజాన్ పండుగలో కూడ శుభ్రం చేయలేదని కనీసం,పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పుడు బక్రీద్ పండుగ వస్తుందని వస్తుందని గుర్తు చేసారు. ఇప్పటి నుండి చెట్లను తొలగిస్తే అప్పటివరకు పూర్తి అవుతుందని తెలిపారు. అదే విధంగా,మున్సి పా లిటీ నిధులతో కట్టిన ప్రహరీ గోడను సైతం కొంతమంది కూల్చి వేశారని తెలిపారు. కావున స్మశాన వాటికలొ చెట్లను తొలగించి ప్రహరీ గోడను కూల్చిన వారిపై చర్యలు తీసుకో వాలనిడిమాండ్ చేసారు. ఈ కార్యక్ర మం లొ ఎండీ సోహెల్ తదితర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో శాలిగౌరారం ఎస్ ఐ సైదులు కి సన్మానం



శాలిగౌరారం, మార్చ్ 31, (సామాజిక తెలంగాణ):- జాతీయ మానవ హక్కుల మండలి నేషనల్ చైర్మన్ సంపత్,స్టేట్ చైర్మన్ వెంకటేశ్వర్లు సూచన తో నల్గొండ జిల్లా ఉత్తమ ఎస్ ఐ గా అవార్డు అందుకున్న సందర్భంగా శాలిగౌరారం ఎస్ ఐ సైదులు ను ఎన్ హెచ్ ఆర్ సి ఉమ్మడి జిల్లా కన్వీనర్ వీపూరి పరంకుశం ఆధ్వర్యంలో శాలువ తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పరంకుశం మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఎస్ ఐ గా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి అత్యున్నతమైన అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బల్లెం నవనీత, జిట్టబోయినమహేష్,సిరిపంగి రఘు,తుల వెంకటేశ్వర్లు, నార్కెట్ పల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## డబ్బా సత్తన్నకు ఘన సన్మానం



జగిత్యాల జిల్లా సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని మల్లన్న గుడి ఆవరణలోడబ్బా సత్తన్న జంట నగరాల ఎల్లాపుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డబ్బా గ్రామ మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, హనుమాన్ స్వాములు కలిసి సత్తన్నను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సత్తన్న యువత విద్యపై దృష్టి సారించాలని, సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి యువకులు ముందుండాలని, ఐక్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సమస్యలు గురింతెలుసుకుంటున్న

**గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్**
**గ్రామ ఉపసర్పంచ్ ఆలేపల్లి మాధవి మాధవరెడ్డి**





వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కవితా ప్రభంజన్ గౌడ్ గ్రామ ప్రజల సమస్యల పట్ల దృష్టి సారించి ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఆ సమస్యలను పరిశీలిస్తూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అంటూ గ్రామం మొత్తం పర్యటించారు. గ్రామ సర్పంచ్ కవితా ప్రభంజన్ గౌడ్, ఉప సర్పంచ్ ఆలేటి మాధవి మాధవరెడ్డి, వార్డు నెంబర్లతో కలిసి ఊరి సమస్యలను మరియు చేయాల్సిన అభివృద్ధి పనులను వాడవాడ తిరుగుతూ పరిశీలిస్తున్నారు. వీధి దీపాలు మరియు స్తంభాలు, మురుగు కాలువలు, మంచినీటి సమస్యలు, ఇంకుడు గుంతలు, అలాగే ఎస్సీ కాలనీలో ఉన్న పూరి గుడిసెలను పరిశీలించారు. పూరి గుడిసెలో నివాసం ఉంటున్న కుటుంబాలకు భరోసనిస్తూ ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా రెండో విడతలో పూరిగుడిసెల నివాసం ఉంటున్న వారికి అందరికీ ఇల్లు వచ్చే విధంగా ఈ విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకుపోయి ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చే విధంగా న్యాయం చేస్తానని తెలియజేయడం జరిగింది. అమ్మాయి పల్లి గ్రామ అభివృద్ధిని మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో అన్ని విధాల సమస్యలు పరిష్కారం చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తానని ఈ సందర్భంగా గ్రామ పరిధిలోకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్, ఉప సర్పంచ్ ఆలేటి మాధవి మాధవరెడ్డి, మరియు వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాలమూరు, నల్లగొండ రంగారెడ్డిలకు కృష్ణా జలాలే శరణ్యం

**సాగునీటి రంగంలో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్**
**కేసీఆర్ నాయకత్వంలో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాధించుకున్నాం**




సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్ ప్రతినిధి.

తెలంగాణ నీటిని ఆంధ్రాకు వదిలిపెట్టి రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటున్నాడురాష్ట్ర విభజన నేపథ్యంలో తాత్కాలిక ఒప్పందంలో కృష్ణా జలాల్లో కేంద్రం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రా వ్యవహరిస్తున్నది ఎలాంటి ఇండెంట్లు లేకుండా ఆంధ్రాకు నీటిని తరలిస్తున్నారు .. తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూస్తున్నది గత రెండేళ్లలో ఏపీ అతి ఎక్కువగా నీళ్లను తరలిస్తే, తెలంగాణ అతి తక్కువగా వాడుకున్నది అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుకు ఎందుకు డిమాండ్ చేయడం లేదు నల్లగొండ, పాలమూరు జిల్లాలో పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నాయి .. నోటికాడికి వచ్చే బుక్క నేలపాలవుతుంది .. రైతుల కష్టార్జితం నాశనం అవుతుంది సర్కార్ నడుపుతున్నారా సర్కస్ నడుపుతారా కేంద్రం పరిధిలో ఉన్న కేఆర్ఎంబీ తెలంగాణకు చేస్తున్న అన్యాయం గురించి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఒక్కనాడు కూడా ఎందుకు ప్రశ్నించరు తెలంగాణకు సాగునీటిలో జరుగుతున్న అన్యాయం మీద ఒక్కనాడు ఎందుకు అడగరు ఏపీ ప్రభుత్వం ఇంటర్ బేసిన్ ట్రాన్స్ ఫర్ కు వ్యతిరేకంగా కృష్ణా బేసిన్ లో లేని హంద్రి నీవా, పెన్నా బేసిన్ , గాలేరు నగరి కి తరలిస్తున్నది. ఇప్పుడు బనకచర్లతో ముందుకు గోదావరి జలాలు కృష్ణాకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు ఈ ఏడాది దాదాపు 45 రోజులు ఆలస్యంగా ఎత్తిపోతల పంపులు ప్రారంభించారు ఈ ఏడాది అత్యధికంగా కృష్ణా నదికి వరదలు వచ్చాయి సాగునీరు ఎత్తిపోసుకోకపోవడమే కాకుండా.. ఏపీ జలదోపిడీని నిరోధించలేకపోయారు రెండు వారాల ముందే హెచ్చరించినా ఈ ప్రభుత్వం మేలు కోలేదు సాగునీటి దోపిడీని అడ్డుకోకుండా ఇప్పుడు పంటలు ఎండిపోయే ఉన్నప్పుడు ఇప్పుడు శ్రీశైలం వద్ద తీరిగ్గా ధర్నా చేస్తున్నారు ఎస్సెల్బీసి కూలిపోతే కనీసం అందులో ఇరుక్కున్న శవాలను బయటకు తీయలేదు వట్టెం పంప్ హౌస్ నీట మునిగితే ఒక్క రోజు కూడా వెళ్లి పరిశీలించలేదు వట్టెం పంప్ హౌస్ పర్యటన పెట్టుకున్న నీటిపారుదల శాఖ మంత్రి అక్కడి వరకు రాకుండా మధ్యలోనే వెళ్లిపోయారు 10 శాతం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను ఆరు నెలల్లో రూ.1200 కోట్లతో పూర్తి చేసి ఉంటే నేడు జిల్లాలోని రిజర్వాయర్లు నింపుకునే అవకాశం ఉండేది నీళ్లు మలుపుకునే చేతగాక, వెళ్లిపోయిన నీళ్ల కోసం శ్రీశైలం డ్యాం వద్ద ధర్నా చేస్తున్నారు మీకు దమ్ముంటే, మీకు ప్రజలు, రైతుల ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే, మీకు పదవీలాలస లేకుంటే మిగిలిపోయిన పాలమూరు పనులు చేపట్టాలని రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలి .. లేదంటే పదవులు వదులు కోవాలి పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ ను పనులు ఎందుకు చేయడం లేదు, తట్టెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీయాలి సీఎంకు, మీకు పెళ్లిళ్లు, పేరంటాలు, ఢిల్లీ ప్రయాణాలు తప్ప ఏపీకి వెళ్లి ఎందుకు ప్రశ్నించలేదు అపెక్స్ కౌన్సిల్ సమావేశం కోసం డిమాండ్ చేసేందుకు ఢిల్లీకి ఎందుకు వెళ్లలేదు చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్లు ఇప్పుడు ధర్నా పేరుతో షో చేస్తున్నారు కేఎల్ఐ ఎత్తిపోతలను సక్రమంగా వాడితే 5 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది రిపేరులో ఉన్న రెండు పంపుల మరమ్మతులకు రూ.10 కోట్లు ఇవ్వకుండా రెండేళు గా పెండింగులో పెట్టారు .. 5 పంపులు నడిపితే సమృద్ధిగా నీరు వాడుకోవచ్చు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా భీమా, జూరాల ఆయకట్టుకు కూడా వాడుకునేలా డిజైన్ చేశారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాల్వలు రద్దు చేసి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతలను తీసుకువచ్చారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా కొడంగల్, నారాయణపేట ప్రాంతాల్లో లక్ష 30 వేల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు ఇచ్చేందుకు కేసీఆర్ డిజైన్ చేస్తే .. రేవంత్ రెడ్డి 60 వేల ఎకరాలకు ఒక్క పంటకు నీటికి తెచ్చేలా డిజైన్ చేశారు ఉన్న నీళ్లను వాడుకోకుండా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేయకుండా పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి రైతులకు ఈ సర్కారు తీవ్ర అన్యాయం చేశారు పాలమూరు డీపీఆర్ వెనక్కి పంపి రెండేళ్లయినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఆంధ్రాలో గురువు, తెలంగాణలో శిష్యుడు సీఎంలుగా ఉన్నారు. శిష్యుడికి సలహాదారు ఆంధ్రా నుండి వచ్చిన ఆదిత్యనాథ్ దాస్ జెన్ కో, రెడ్కో, ట్రాన్స్ కో కు కూడా ఆంధ్రా అధికారులను తీసుకువచ్చి వారికింద తెలంగాణ ఉద్యోగులను పనిచేయిస్తున్న దుస్థితి నెలకొంది పాలమూరు అవసరాల కోసం 55 ఏళ్ల కాలంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల్లో కనీసం 20 నుండి 25 టీఎంసీలకు సరిపడా రిజర్వాయర్లు నిర్మించలేదు 35 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్న పాలమూరుకు కాంగ్రెస్ చేసిన పాపం ఇది పాలమూరు ఎత్తిపోతల కింద కేసీఆర్ 70 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్లు నిర్మించారు పనికిరాదన్న పాలమూరు ఎత్తిపోతలకు రేవంత్ రెడ్డి తన మామ జైపాల్ రెడ్డి పేరు పెట్టుకున్నాడు .. దాని నుండి చేపట్టనున్న రూ.1800 కోట్ల డిండి పనులు రేవంత్ తమ బావమరిదికి ఇచ్చుకున్నాడు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టు దగ్గర ధర్నా చేయడం విచిత్రం చేతనైతే ఢిల్లీలో, అమరావతిలో ధర్నా చేయండి .. ఇక్కడ డ్రామాలు ఆపండి పాలమూరు రంగారెడ్డి పనులను వెంటనే పూర్తి చేయాలి తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైన బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**సిసి ,రోడ్ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



శంషాబాద్ సామాజిక తెలంగాణ

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగుడా గ్రామంలో 39 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు, సీసీ కెమెరాల ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి 39 లక్షల నిధులు మంజూరు చేశానన్నారు. సీసీ రోడ్డు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తన్విరాజ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం, నర్కూడ సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్, వార్డు సభ్యుడు తాళ్ల జయమ్మ, బక్క రాజు, కుమ్మరి అరుణ, మామిళ్ళ కవిత, మల్చలం మోహన్ రావు, మల్చలం మంజుల, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు దేవేందర్, శివాజీ, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, మహేందర్ ముదిరాజ్, ఆనంద్, ఆంజనేయులు,పొగాకు మల్లేష్, ప్రభాకర్, నరేష్, ప్రసాద్, బిక్షపతి, శ్రీనివాస్, మహేష్, మహాత్మ, రమేష్, శ్రీకాంత్, ప్రశాంత్, వివిధ గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగుడా గ్రామంలో 39 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు, సీసీ కెమెరాల ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి 39 లక్షల నిధులు మంజూరు చేశానన్నారు. సీసీ రోడ్డు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తన్విరాజ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం, నర్కూడ సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్, వార్డు సభ్యుడు తాళ్ల జయమ్మ, బక్క రాజు, కుమ్మరి అరుణ, మామిళ్ళ కవిత, మల్చలం మోహన్ రావు, మల్చలం మంజుల, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు దేవేందర్, శివాజీ, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, మహేందర్ ముదిరాజ్, ఆనంద్, ఆంజనేయులు,పొగాకు మల్లేష్, ప్రభాకర్, నరేష్, ప్రసాద్, బిక్షపతి, శ్రీనివాస్, మహేష్, మహాత్మ, రమేష్, శ్రీకాంత్, ప్రశాంత్, వివిధ గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ
బుధవారం 1-4-2026

# అనంతపురం గ్రామాన్ని ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం



ఒక మహిళా సర్పంచ్ గా వాటర్ ట్యాంకును ఎక్కి - శుభ్రత ను తనిఖీ చేయడం గ్రేట్ యువ సర్పంచ్ నిత్య వెంకటేష్



జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక) మార్చి 31

: గద్వాల మండలంలోని అనంతపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా గ్రామ సర్పంచ్ నిత్య వెంకటేష్ గ్రామ ప్రజలకు ఎల్లవేళల అనునిత్యం అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పతంలో నడిపించేందుకు కంకణం కట్టుకోవడం నిజంగా గ్రేట్ అనే చెప్పుకోవచ్చు. ప్రభుత్వం నుండి నిధులు రాకపోయినా స్వంతంగా 20 లక్షలతో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసి గుంతల మయంగా ఉన్న రోడ్లను మట్టి వేయించారు. ఇక్కడ విశేషమేమిటంటే నిత్య వెంకటేష్ చిన్న వయసులోనే మొదటి సారిగా సర్పంచ్ గా గెలుపొందడం అభినందనీయమనే చెప్పుకోవచ్చు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మిషన్ భగీరథ వాటర్ అందాలనే సంకల్పంతో ఒక మహిళ సర్పంచ్ వాటర్ ట్యాంక్ ను ఎక్కి పాశుద్ధ్య కార్మికులతో శు భ్రతను చేయించడం గర్వకారణం అనే చెప్పుకోవచ్చు. ఈ సందర్భంగా సర్పంచ్ నిత్య వెంకటేష్ సామాజిక తెలంగాణ దినపత్రిక ఎస్.తిరుమలేష్ తో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేసి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే నా ముందున్న లక్ష్యం అని అన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని అన్నారు. ముఖ్యంగా గ్రామానికి సిసి రోడ్డు అవసరమని అందుకు అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. విద్యాపరంగా వైద్య పరంగా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ రాష్ట్ర స్థాయిలో అనంతపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని అన్నారు.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ రాష్ట్ర క్వాలిటీ అధికారి ఫయాజ్





శాలిగౌరారం, మార్చి 31,(సామాజిక తెలంగాణ):-

అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించే ఏకైక వాహనం 108 అంబులెన్స్ అని, అన్ని రకాల సౌకర్యాలతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలని రాష్ట్ర క్వాలిటీ ఆడిట్ అధికారి ఫయాజ్ అన్నారు. మంగళవారం శాలిగౌరారం పి హెచ్ సి లో 108 అంబులెన్స్ ను రాష్ట్ర క్వాలిటీ అధికారి ఫయాజ్ అకస్మికంగా తనిఖీ చేశారు. 108 వాహనంలోని వైద్య పరికరాల పనితీరును, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బంది పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో ఎల్లప్పుడూ అద్భుతంగా ఉండాలని పరికరాలను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో ఎం ఈ టి రమేష్,హేమంత్ లు ,పైలట్ యాదగిరి,సమీర్ బాబా లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించేది మీమే మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



మార్చి 31 వెస్ట్ మారేడ్పల్లి (సామాజిక తెలంగాణ)

ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తారని మరోసారి నిరూపించారు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. అమీర్ పేట డివిజన్ లోని బిజెఆర్ నగర్ లో కలుషిత నీరు సరఫరా అవుతుందని, 50 పడకల ప్రభుత్వ హాస్పిటల్ లో నీటి సరఫరా సరిపడా లేక రోగులు, వారివెంట వచ్చే సహాయకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. ముందుగా వారు ఏప్రిల్ 2 వ తేదీన నిర్వహించే హనుమాన్ జయంతి కార్యక్రమంకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. స్పందించిన ఆయన వెంటనే అమీర్ పేట సర్కిల్ వాటర్ వర్క్స్ అధికారి సతీష్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రస్తుతం సరఫరా చేస్తున్న ఒక ట్యాంక్ నీరు సరిపోవడం లేదని, 2 ట్యాంకర్లయిన పంపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా బిజెఆర్ నగర్ లో కలుషిత నీటి సరఫరా కు గల సమస్యను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్ అమీర్పేట్ డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, హన్మంతరావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, పోతురాజు కుమార్, కూతురు నర్సింహ, కట్టా బలరాం వనం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందజేసిన

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



సామాజిక తెలంగాణ దోమ మండలం మార్చి31

దోమ మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయానిది చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. ఈ చెక్కులను దోమ గ్రామ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పేద ప్రజలకు ఎంతో మేలు సమకూరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుద్యాల మల్లేష్ యాదవ్, 2వార్డు మెంబర్ చాకలి వెంకటయ్య, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మఖ్తల్ విద్యుత్ శాఖలో వస్తు రూప దోపిడీ - రైతుల రక్తం తాగుతున్న జలగలు



మక్తల్ మార్చి 31 (సామాజిక తెలంగాణ)

మఖ్తల్ మండలంలోని విద్యుత్ శాఖ కార్యాలయం నేడు ప్రభుత్వ కార్యాలయంలా కాకుండా అవినీతి వసూళ్ల అడ్డాగా మారిందని జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ తీవ్రంగా ధ్వజమెత్తారు శనివారం మఖ్తల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలోని అక్రమాలను సాక్ష్యాధారాలతో సహా ఎండగట్టారు అంజనేయులు ముదిరాజ్ మాట్లాడిన కొత్త విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలన్నా ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలన్నా నగదుతో పాటు ఇంట్లోకి కావాల్సిన బియ్యం బస్తాలు పిండి గిర్నీ సరుకులు కూరగాయలు కూడా లంచంగా అడుగుతున్నారని మండిపడ్డారు లైన్‌మెన్‌లు ఇక్కడ చక్రవర్తుల్లా వ్యవహరిస్తూ రైతులను బానిసలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైతు కష్టపడి పండించిన మక్కా (మొక్కజొన్న) నుండి మిరపకాయల వరకు ప్రతి గింజపై విద్యుత్ సిబ్బంది కన్ను పడటం సిగ్గుచేటని మాముళ్లు ఇవ్వకపోతే కనెక్షన్లు కట్ చేస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటులో గుత్తేదారుల మాఫియా నడుస్తోందని అడిగినంత ఇస్తేనే వెలుగులు లేదంటే చీకటే మిగులుతోందని విమర్శించారు లైన్‌మెన్‌లు ఇంత బహిరంగంగా దౌర్జన్యాలు చేస్తుంటే (ఏఈ) (డీఈ) లు ఎందుకు మౌనంగా ఉంటున్నారని మీకు కూడా ఇందులో వాటాలు అందుతున్నాయా అని ప్రశ్నించారు మఖ్తల్ గడ్డపై రైతును ఏడిపించిన ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టం ఈ అక్రమాలను తక్షణమే (ఏసీబీ) దృష్టికి తీసుకెళ్తాం అవినీతికి పాల్పడుతున్న లైన్‌మెన్‌లను వెంటనే విధుల్లోంచి తొలగించాలి లేనిపక్షంలో మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరినీ ఏకం చేసి సబ్-స్టేషన్‌ను ముట్టడిస్తాం అని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మఖ్తల్ మండల అధ్యక్షులు కలాల్ రామన్ గౌడ్ పాల్గొన్నారు

# విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలి

పరిసరాల పట్ల శ్రద్ధ వహించాలి

శాలిగౌరారం కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి





శాలిగౌరారం, మార్చి 31 (సామాజిక తెలంగాణ):-

ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని నల్గొండ డిఆర్డిఏ పిడి,శాలిగౌరారం మండల ప్రత్యేక అధికారి వై శేఖర్ రెడ్డి అన్నారు. మొదటగా మండల పరిధిలోని అడ్లూరు జిపిని సందర్శించి ఉపాధి హామీ కూలీలను పెంచాలని,జిపీ రికార్డ్లను అన్నింటిని అప్డేట్ చేయాలని, పారిశుధ్య కార్మికులకు వారం రోజులకు షెడ్యూల్ చేయాలని కార్యదర్శి నరేందర్ కు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. కేజీబివి లో వాష్ రూమ్,క్లాస్ రూమ్,కంప్యూటర్ రూమ్ లను సందర్శించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం విద్యార్థినిలందరికీ నాణ్యమైన ఆహార అందించాలని, పరిసరాలను అన్నిటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల ఎస్ఓ కు సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను విన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి,కేజీబీవీ ఎస్ఓ ప్రవళిక, ఏపీవో జంగమ్మ,కార్యదర్శి చింత నరేందర్,కేజీబీవీ సిబ్బంది నాగరాణి

## మారమ్ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డా. ముజీబ్ లను సన్మానించిన టీఎన్జీవోస్ నేత రాజ్‌కుమార్



బషీర్ బాగ్, మార్చి 31 (సామాజిక తెలంగాణ)'

టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర అధ్యక్షుడిగా మారమ్ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎస్ హుస్సేని ముజీబ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారిని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ అధ్యక్షుడు, పాఠశాల విద్యా శాఖ హైదరాబాద్ అధ్యక్షులు కే.ఆర్ రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్, ఫోరం సంయుక్త కార్యదర్శి రమేష్ టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షుడు విక్రమ్ కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్, కోశాధికారి బాల్‌రాజ్, ఉపాధ్యక్షులు శ్రీ ఖలీద్ అహ్మద్ లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోలిగిడ్డ శంకర్, ప్రచార కార్యదర్శి వైదిక శాస్త్ర, సంయుక్త కార్యదర్శి గీత, కార్యవర్గ సభ్యులు శ్రీధర్, ముకీద్, ఫెర్రస్ అహ్మద్, కార్యవర్గ సభ్యులు ప్రియదేవ్ ఠాకూర్, ఫోరం ఆర్గనైజింగ్ కార్యదర్శులు శ్రీనివాస్, శివ, శివకుమార్, రాజశేఖర్, ఆదినారాయణ, లక్ష్మీపతి, అనిల్, సమీవుల్లా, పరమేష్, దామోదర్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని, నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

## వృద్ధ దంపతులను పరామర్శించిన

### ఎస్పీ డివి శ్రీనివాసరావు



సామాజిక తెలంగాణ న్యూస్ చిన్న శంకరంపేట మార్చి 31

ఇటీవల జంగారాయి గ్రామంలో వృద్ధ దంపతులపై జరిగిన దోపిడీ ఘటనను పోలీసులు కేవలం 48 గంటల్లోనే చేదించిన విషయం తెలిసినదే, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు బాధితులైన సావిత్రి, అంజయ్యలను పరామర్శించి ధైర్యం చెప్పారు. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడిని వేగంగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి బంగారం స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.కేసు ఛేదనలో పోలీసుల పనితీరును గ్రామ ప్రజలు ప్రశంసిస్తూ ఎస్పీని శాలువాతో సన్మానించారు. గ్రామ ప్రజల సహకారంతోనే నిందితుడిని త్వరగా పట్టుకోవడం సాధ్యమైందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లూస్ అందించిన గ్రామస్థులను కూడా సన్మానించారు.ప్రజలు మరియు పోలీసుల సమన్వయంతో నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎస్పీ అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని సూచిస్తూ, అనుమానితులపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సిఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎస్ఐ నారాయణ, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోతులను బంధించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అడ్లూరు సర్పంచ్



శాలిగౌరారం మర్చి 31,(సామాజిక తెలంగాణ):-

మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో కోతుల బెడద వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు.కొన్ని వందల సంఖ్యలో ఉన్న కోతులు నిత్యం ప్రజల ఇండ్ల మీద నుంచి ప్రయాణిస్తూ వాటికి దొరికిన వస్తువులన్నిటిని ఆగం చేస్తూ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాలతో స్పందించిన సర్పంచ్ కట్ట లక్ష్మీ-వెంకట్ రెడ్డి కోతులను బంధించి అడవికి తరలించేందుకు "ఐరన్ బోను" ను తెప్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని వందల సంఖ్యలో కోతులు ప్రజలను ఇబ్బందులు పెట్టే విషయం మా దృష్టికి వచ్చిందని దానితో "ఐరన్ బోను" ను తెప్పించామని తద్వారా కోతులను బంధించి అడవులకు తరలించడం ద్వారా ప్రజలకు,వారు పండించే పంటలకు రక్షణ కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింత నరేందర్,దొనకొండ అంజయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటే మానసిక ఒత్తిడి లేకుండా ఏకాగ్రత కలిగి ఉంటారు

### ప్రొఫెసర్ బీనా చింతలపురి సైకాలజిస్ట్ ఉస్మానియా యూనివర్సిటీ సహాయం డైరెక్టర్



హైదరాబాద్, మార్చి31, సామాజిక తెలంగాణ:-

రాజ్ భవన్ ప్రత్యేక చొరవతో, ఉస్మానియా యూనివర్సిటీ సైకాలజికల్ ఇనిషియేటివ్ సహాయం, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాలాపూర్ లోని చైతన్య జూనియర్ కళాశాలలో ఒకరోజు ప్రత్యేక కౌన్సిలింగ్ అవగాహన శిబిరం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ సహాయం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ బీనా చింతలపురి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సదస్సులో మాట్లాడిన ప్రొఫెసర్ డాక్టర్ బీనా చింతలపురి ప్రస్తుత కాలంలో విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు బానిసలై తమ అమూల్యమైన సమయాన్ని, ఆరోగ్యాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మొబైల్ అడిక్షన్ కారణంగా ఏకాగ్రత తగ్గి విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితి నుండి బయటపడి ఉన్నత లక్ష్యాల వైపు దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం డాక్టర్ బీనా చింతలపురి బృంద సభ్యులు అభిక్షిత్, మానసి, వైభవ్, వేదవ్యాస్ విద్యార్థులతో కలిసి పలు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు.ఐస్ బ్రేకింగ్ కార్యక్రమంలో ఎవరైనా కొత్త వ్యక్తులను కలిసినప్పుడు మొదటి రెండు నిమిషాల్లోనే మన గురించి సానుకూల ముద్ర ఎలా కల్పించాలి, ఆత్మవిశ్వాసంతో ఎలా మాట్లాడాలి అనే అంశాలపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.అలాగే అప్రిసియేషన్ వర్సెస్ క్రిటిసిజం అనే కార్యక్రమం ద్వారా ఒకరిని విమర్శించడం కంటే అభినందించడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రయోగాత్మకంగా వివరించారు. తోటివారిని ప్రోత్సహించడం ద్వారా సంబంధాలు బలపడటమే కాకుండా మనలో కూడా సానుకూల ఆలోచన పెరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ ఎస్. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ,"మా కళాశాల కేవలం మార్కుల కోసమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తోంది. విద్యార్థుల్లో ఉన్న మానసిక సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపేందుకు ఇలాంటి శిక్షణా శిబిరాలు ఎంతో అవసరం" అని పేర్కొన్నారు.అదే సమయంలో రాజ్ భవన్ చొరవతో ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన డాక్టర్ బీనా చింతలపురి వారి బృందం విద్యార్థులకు అందించిన మార్గదర్శకత్వాన్ని ఆయన అభినందించారు. సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సేవలను కూడా ప్రతాప్ రెడ్డి ప్రశంసించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ బీనా చింతలపురి కూడా చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని మరియు సేవ్ ఎర్త్ ఫౌండేషన్‌ను అభినందించారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుకు వస్తున్న చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం అభినందనీయమని తెలిపారు. అదే విధంగా యువతలో అవగాహన పెంచే కార్యక్రమాలను నిర్వహిస్తున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు.సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి. సురేందర్ మాట్లాడుతూ,"పర్యావరణ పరిరక్షణతో పాటు మానవ వనరుల అభివృద్ధి కూడా మా ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం అన్నారు. విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేలా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాము" అని ఆయన తెలిపారు.అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు డాక్టర్ బీనా చింతలపురి వారి బృంద సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించిన చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ ఎస్. ప్రతాప్ రెడ్డి, ప్రిన్సిపాల్, మొత్తం ఫ్యాకల్టీ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అదేవిధంగా చైతన్య కళాశాల యాజమాన్యానికి అప్రిసియేషన్ సర్టిఫికెట్‌ను ప్రొఫెసర్ డాక్టర్ బీనా చింతలపురి అందజేశారు.ఈ కార్యక్రమంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ టెక్నికల్ అడ్వైజర్ నీలం సురేష్, ప్రిన్సిపాల్ సీతారామ్, సీనియర్ లెక్చరర్లు రమణ కుమార్, శివకుమార్, జనని మల్లేష్, మారి వెంకన్న, కళాశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

**ముత్యాల పోచమ్మకు బోనాలు..**

పాపన్న పేట, సామాజిక తెలంగాణ, మార్చి 31: పాపన్న పేట మండల పరిధిలోని కుర్తివాడ లో గ్రామ దేవత ముత్యాల పోచమ్మకు గ్రామ ప్రజలు బోనమెత్తారు. మంగళవారం గ్రామంలో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో బోనం తయారు చేసుకొని గ్రామ మురవీధుల గుండా డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాలు, యువకుల కేరింతలతో వైభవంగా ఆలయానికి తరలివెళ్లారు.అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారికి మొక్కుకున్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ల పంపిణీ కార్యక్రమం



పెద్దవంగర మార్చ్ 31 సామాజిక తెలంగాణ

మంగళవారం పెద్ద వంగర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రోటరీ క్లబ్ మెంబర్ కన్నా శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ముదసాని పారిజాత సురేష్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని అందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. బుధారపు శ్రీనివాస్ మాట్లాడుతూ 6000 విలువచేసే 8 సైకిల్లు 8 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగింది మిగతా విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రెండవ విడుదల మంజూరు చేయాలని రోటరీ క్లబ్ మెంబర్ కన్నా శ్రీనివాస్ ని కోరడం జరిగింది.

## స్వర్గీయ బొర్ర లచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించినమోతే మండల

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి లిమోతె



సామాజిక తెలంగాణ న్యూస్ మార్చి 31(ప్రతినిధి )

ఆర్కే నాయక్ మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రమనికి చెందిన ఇటీవల మరణించిన బొర్ర లచ్చమ్మ కుటుంబానికి పరామర్శించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిసర సంతోష్ రెడ్డి ఈ సందర్బంగా అయన మాట్లాడుతు లచ్చమ్మ మరణంతో పార్టీ కి తీరని లోటు అన్నారు ఇట్టి కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ముధిరెడ్డి మధుసూధన్ రెడ్డీ, సర్పంచ్ బొర్రా వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ రావుల రాజీవ్, కాంగ్రెస్ నాయకులు సతీష్ బాబు, రాజి రెడ్డీ, మాజి ఉప సర్పంచ్ మధుసూధన్,గ్రామ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం ఒక విప్లవం రూ. 10 వేల కోట్ల మైలురాయిని చేరడం

### హర్షణీయం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్ సామాజిక తెలంగాణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం అద్భుత విజయానికి ప్రతీకగా శంషాబాద్ ఆర్‌టీసీ బస్టాండ్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9, 2023న ప్రారంభించిన మహాలక్ష్మి పథకం, (మార్చి 30, 2026) 10,000 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణాల మైలురాయిని విజయవంతంగా అధిగమించింది. ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు సాధారణ మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే, ఈ సందర్భంగా ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించి, వారిని అభినందించారు. పథకం విజయవంతమైన సందర్భంగా ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులు మరియు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచింది. డిసెంబర్ 9, 2023 నుండి నేటి వరకు కోట్ల మంది మహిళలు సురక్షితంగా, ఉచితంగా ప్రయాణించడం గర్వకారణం. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ విజయోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉంది. మహిళా శక్తికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ డీయ్యం కృష్ణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

**--ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్ జహీరాబాద్,**



**సామజిక తెలంగాణ ప్రతినిధి, మార్చ్ 31:** ప్రభుత్వోద్యోగి తన పదవీ కాలంలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని జహీరాబాద్ ఇరిగేషన్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ సి. విజయకుమార్ అన్నారు. జహీరాబాద్ ఇరిగేషన్ శాఖలో 37 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో సేవలందించి సీనియర్ అసిస్టెంట్ ఎర్రోళ్ల అనీల్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన పాల్గొని ప్రసంగించారు. మృదు స్వభావి, శాంత మూర్తి గా పేరు గడించిన అనీల్ కుమార్ తన పదవీ కాలం మొత్తం ఉన్నతధికారుల ప్రశంసలు అందుకుంటూ అందరి ఆదరాభిమానాలు చూరగోన్నారని కితాబిచ్చారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ మాట్లాడుతూ తన సేవలు ఎప్పుడు అవసరమున్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. తన సర్వీస్ లో ఏ చిన్న మచ్చ లేకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించానని, అధికారులు సైతం చేయూతనందించారని పేర్కొన్నారు. ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ లు సుజాత, సురేష్, రాజ్యలక్ష్మి, భార్గవి, జనార్దన్ రావు, సహాయ ఇంజనీర్ లు జానకిరామ్, రవీందర్, శ్రీనివాస్, పాండు, అయూబ్, సిధార్థ, శ్రీలత, సాయి కృష్ణ, తేజశ్రీ, లావణ్య, దీపిక, చందన, వెంకన్న, అలేఖ్య, కార్తీక్, సూపరింటెండెంట్ వెంకట్ రెడ్డి, గిరి ప్రసాద్, విజయ్, శంకర్, శంకరయ్య, తులసి, సుధారాణి , గంగాధర్,రామారావు, అనిరుధ్ చెల్యాల, ఆఫీస్ సబార్డినేట్ లు మోహన్, దయాకర్, వాసిమ్, ప్రవీణ్, సాయి కిరణ్, మాణయ్య, షబానాఅన్ని మండలాల లష్కర్లు పాల్గొన్నారు

## జమ్మికుంట మున్సిపల్ ఉద్యోగుల ఘన పదవి విరమణ కార్యక్రమం

**చైర్మన్ ప్రశాంత్ కుమార్ హామీ**



**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 31 మార్చ్** జమ్మికుంట మున్సిపల్‌లో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన గాజుల ఎల్లయ్య, బూడిద సారయ్య, దొడ్డే మొగిలి, గుల్లి మొగిలి లకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులు మున్సిపల్ అభివృద్ధికి చేసిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. భవిష్యత్తులో వారికి లేదా వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి సహాయం అవసరమైనా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తాము మున్సిపల్ కుటుంబానికి చెందిన వారమని, తమ కుటుంబానికి మున్సిపల్‌తో ఎంతో అనుబంధం ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యండి ఆయాజ్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, పొనగంటి రాము, మాచెర్ల రాజు, కోలుగురి సురేష్, కూతడి తిరుపతి, పొనగంటి విష్ణు, బత్తుల లక్ష్మణ్, దిడ్డి రాము, మంద రాజేష్, మైస రవి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన పరిగి

**ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి**



**గండీడ్ మార్చ్ 31 (సామాజిక తెలంగాణ)** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పిట్ల లింగయ్య మరియు ఆయన భార్య అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి గారు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. లింగయ్య దంపతుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో . గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, జి భగవంతు రెడ్డి, గ్రామ సర్పంచ్ గొల్ల సత్యమ్మ సాయన్న, తదితరులు పాల్గొన్నారు .

## ప్రాజెక్టు ఆఫీసర్ సతీష్ కి ఘన సన్మానం



**సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ మార్చి 31** .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు: ఎస్ ఎం ఎస్ ప్లాంట్ డి వై జి ఎం ప్రాజెక్టు అధికారి బీ ఎన్ వీ సతీష్ కుమార్ ఉద్యోగ పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం ప్లాంట్ అధికారులు, పూలదండ శాలువాలతో సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేనేజర్, ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి భాస్కర్ రావు మాట్లాడుతూ.... ఏ అధికారికి అయినా పదవీ విరమణ సహజమని రానున్న రోజుల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో సుఖ సంతోషాలతో.కాలాన్ని ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ సమయంలో ప్రతి రోజూ విధులకు వచ్చి వెళ్ళే సమయాలు, పని ఒత్తిడి ఉంటాయని పదవి విరమణ అనంతరం పరిస్థితుల్లో మార్పులు వస్తాయని ఇకపై వాటిని జీవితంలో అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్ దంపతులను ప్లాంట్ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ సాంబశివరాజు, ఆఫీస్ సూపరింటెండెంట్ యు నర్సింగరావు, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ హరీష్ సిబ్బంది తదితరులు ఉన్నారు .

## ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ పంచాయతీ కార్యదర్శికి వినతి





**సామాజిక తెలంగాణ పీఏ పల్లి మండలం మార్చ్ 31** పెద్ద అడిచర్లపల్లి మండలం దుగ్యాల గ్రామంలో ఉన్టువంటి ప్రభుత్వ భూములను కాపాడాలని అంటూ దుగ్యాల ల గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి మెగావాతు శ్రీనుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు మాట్లాడుతూ దుగ్యాల గ్రామంలో నూతనంగా చేసినటువంటి హనుమాన్ వెంచర్ ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామపంచాయతీకి రావాల్సినటువంటి వాటాను ఇవ్వకుండా అక్రమ వెంచర్లు చేసుకున్న వారిపై చర్యలు తీసుకుని గ్రామపంచాయతీకి రావాల్సినటువంటి 10% వాటాను ఇవ్వాలని కోరారు అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి వివేకానంద యూత్ క్లబ్ ను కొందరు కావాలనే కొన్నామంటూ తప్పుడు పత్రాలు సృష్టిస్తూ కబ్జా చేస్తున్నారని అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి గారికి డిమాండ్ చేశారు తదనంతరం అట్టి భూమిలో ప్రభుత్వ భూమి అమ్మడంరాదు కొనడం రాదు అంటూ ఫ్లెక్సీలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా సరే ప్రభుత్వానికి సంబంధించినటువంటి స్థలాలను కొన్న అమ్మిన అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎర్ర సైదులు నరబోయిన నారాయణ,వరికుప్పల గోవర్ధన్,బుర్రి వెంకన్న మాజీ సర్పంచ్ నరసింహ, ఆడెపు ఇద్దయ్య, రామచంద్రం,అంకులయ్య,ఎర్ర రవి,మండల మల్లయ్య, షేక్ నిరంజన్, ఖమ్మంపాటి వెంకన్న, వివేకానంద యూత్ క్లబ్ దుగ్యాల గ్రామ ఉపాధ్యక్షులు కోమండ్ల కృష్ణయ్య,ఎర్ర అంజయ్య ,వెంకటయ్య తదితరుల పాల్గొన్నారు.

## మెరుగైన సమాజం కోసం సాధన చేద్దాం

**ప్రొఫెసర్ చింతలపూరి బీనా సైకాలజిస్ట్ ఉస్మానియా యూనివర్సిటీ**






**హైదరాబాద్, మార్చి 31, సామాజిక తెలంగాణ:-** ఎల్బీనగర్ బాలాపూర్ లోని చైతన్య జూనియర్ కళాశాలలో ఉస్మానియా యూనివర్సిటీ సహాయం సైకలాజికల్ కౌన్సిలింగ్ మరియు వెల్నెస్ సెంటర్ మరియు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ గౌరవ గవర్నర్ రాజ్ భవన్ తెలంగాణ రాష్ట్రం సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ సేవరత్న అవార్డు గ్రహీత డాక్టర్ టి సురేందర్, కళాశాల చైర్మన్ ఎస్ ప్రతాప్ రెడ్డి తో కలిసి మొక్కను అందజేసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని వ్యసనాలను రూపుమాపుతూ మెరుగైన సమాజం కోసం సాధన చేద్దాం అన్నారు .

## నర్సరీని పర్యవేక్షించిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కె.వి

**కార్యక్రమంలో పాల్గొన్న పలువురు స్థానిక నాయకులు**



**తల్లాడ మార్చి 31, సామాజిక తెలంగాణ న్యూస్ ...** అన్నారు గూడెం గ్రామంలో నూతనంగా ప్రారంభించిన నర్సరీని ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఉదయం పర్యవేక్షించారు. క్రొత్తగా నింపిన బ్యాగులను వారు పరిశీలించి నీటి సౌకర్యాన్ని సమృద్ధిగా అందజేయాలని సెక్రెటరీ వెంకటేశ్వరరావుకు, గుమ్మస్తా రమేష్ కు, మరియు సిబ్బందికి సూచించారు. ఈ నర్సరీ మంచి ఏపుగా ఆరోగ్యవంతమైన మొక్కలకు ప్రోడక్టివిటీ కేంద్రంగా రూపొందాలని వారు అభిప్రాయపడ్డారు. ఆ విధంగా పరిసరాలును వినియోగంలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు సూచించారు. అన్నారుగూడెం నర్సరీ మండలంలోనే మంచి ఉన్నతమైన నర్సరీగా గుర్తింపు వచ్చే విధంగా ప్రత్యేక పని విధి విధానాలను రూపొందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు,వార్డు మెంబర్ సూదా హనుమంతరావు, సీనియర్ నాయకులు పులి వెంకట నరసయ్య,యువజన నాయకులు పొన్నం కృష్ణయ్య,గోవిందు శ్రీనివాసరావు ( ట్రాక్టర్ ),పులి శ్రీనివాసరావు,గొడ్ల వెంకటరత్నం, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ముత్యాల పోచమ్మకు బోనాలు



**పాపన్న పేట, సామాజిక తెలంగాణ, మార్చి 31:** పాపన్న పేట మండల పరిధిలోని కుర్తివాడ లో గ్రామ దేవత ముత్యాల పోచమ్మకు గ్రామ ప్రజలు బోనమెత్తారు. మంగళవారం గ్రామంలో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో బోనం తయారు చేసుకొని గ్రామ మురవీధుల గుండా డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాలు, యువకుల కేరింతలతో వైభవంగా ఆలయానికి తరలివెల్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారికి మొక్కుకున్నారు.

# గోవర్ధన్ కు ఘన సన్మానం



మందమర్రి మార్చి 31 (సామాజిక తెలంగాణ): మందమర్రి పట్టణ ఆర్.ఎం.పి, పిఎంపి (అనుభవ వైద్యుల) సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గోనే గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి సాంబమూర్తిని మంగళవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రజ సేవ చేస్తున్న గోవర్ధన్ తన సేవలను మరింత విస్తరించాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి అబ్బాస్,బర్ల సదానందం,సాగర్ బాబు, మజార్ సలావుద్దీన్, ఆర్ఎంపీ రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, పట్టణ ఆర్ఎంపీ వైద్యులు కట్ల శ్రీనివాస్,మంద తిరుమల్,గాజుల శంకర్, లక్ష్మణ్,పి.మనోహర్, వేముల నరసయ్య,గోనే శ్రీనివాస్,కొక్కుల రమేష్, గోనే సత్యం,రమేష్, విజయ్,టి.శ్రీనివాస్,మతిన్ ఖాన్,తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్.పి.ఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



నాగార్జునసాగర్, మార్చి 31 సామాజిక తెలంగాణ
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగార్జునసాగర్ లో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్, అసిస్టెంట్ కమాండెంట్ విజయభాస్కరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవరావుల ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమాన్ని పైలాన్ పిల్లర్ నుంచి లెఫ్ట్ ఎర్త్ డ్యాం చివరి వరకు ఇరుపక్కల స్వచ్ఛత భారత్ కార్యక్రమంలో భాగంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 99 యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి మంగళ వారం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు. దీనిలో భాగంగానే అనేకసార్లు స్వచ్ భారత్, రక్త దాన శిబిరం, అనాధ పిల్లలకు, పేదవారికి దుస్తులు, ఆహార పదార్థాల అందజేత లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఎస్ పి ఎఫ్ విభాగాన్ని ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా నందికొండ మున్సిపాలిటీకి చెందిన మహారాజుల సేవా సంఘం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ కౌన్సిలర్లు, సాగర్ డ్యాం ఏఈ నరసింహమూర్తి, నాగార్జునసాగర్ లోని జెన్కో ఎస్ పి ఎఫ్ విభాగం, సాగర్ ప్రాజెక్ట్ భద్రత విభాగం, మిర్యాలగూడకు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ విభాగం, సాగర్ డ్యామ్ సిబ్బంది,నందికొండ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్- మత్తు పదార్థాలపై పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



నాగార్జునసాగర్ మార్చి 31 సామాజిక తెలంగాణ
ఎరైవ్ అండ్ ఎలైవ్ ప్రోగ్రాం నిర్వహించిన ఎస్సై ముత్తయ్య నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులకు విజయపురి టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం మరియు రోడ్డు భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం అనేది ఒక విషయం వలయం అని సరదాగా మొదలయ్యే ఈ అలవాటు మెదడుపై తీవ్ర ప్రభావం చూపి ఆలోచన శక్తిని హరిస్తుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు క్రీడల పై తమ దృష్టి ఉంచాలని, రోడ్డు భద్రత మరియు బాధ్యతయుతమైన డ్రైవింగ్ పై విద్యార్థులు దృష్టి పెట్టాలని అన్నారు. సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడం(ఎరైవ్ ) కాకుండా ప్రాణాలతో ఇంటికి రావడం(ఎలైవ్) కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు అందిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య , హెడ్ కానిస్టేబుల్ శంకర్ బాబు, సతీష్ రెడ్డి, జావేద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ ఆధ్వర్యంలో



ఆశా కార్యకర్తల నిరసన



నకిరేకల్ మార్చి 31 సామాజిక తెలంగాణ దినపత్రిక
ఈ సందర్భంగ బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వదిలేసి ఆశ వర్కర్లను మోసం చేస్తుంది. అధికారంలోకి రావడానికి ముందు పెద్ద పెద్ద హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా తప్పించుకోవడం స్పష్టమైన ద్రోహంహైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద శాంతియుతంగా ధర్నా చేయడానికి ముందుగా అనుమతి ఇచ్చి, రాష్ట్ర నాయకులు, ఆశ వర్కర్లను అరెస్టు చేయడం ప్రభుత్వ దౌర్జన్యానికి పరాకాష్ట, ఇది ప్రజాస్వామ్యాన్ని బలవంతంగా గొంతు నొక్కే చర్య. ఈ విధానం నియంతృత్వ పాలనకు సంకేతం. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న ఆశా వర్కర్లను అనగదొక్కే ప్రయత్నం చేస్తే అది ప్రజల ఆగ్రహాన్నీ రెచ్చగొట్టడమే. ప్రభుత్వం వెంటనే తన నిరంకుశ వైఖరిని విరమిచ్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఎగసిపడుతుందన్నారు.ఈ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నకిరేకల్ లో ఈరోజ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలివేరు ప్రభాకర్ గారు ఆశాల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక ఆధ్వర్యంలో బి ఆర్ టి ఓ అనుబంధ ఆశ వర్కర్లు నకిరేకల్ పి హెచ్ సి వద్ద నల్ల బ్యాడ్జీ లు ధరించి ధర్నా చేసి నకిరేకల్ మెయిన్ సెంటర్లో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది.

**ఆశ వర్కర్ల డిమాండ్లుద :**

1.ఆశ వర్కర్లకు ఇచ్చిన 18000 ఫిక్స్ వేతనాలు వెంటనే అమలు చేయాలి.

2. ప్రజాస్వామ్య పోరాటశీను అణచివేయడం వెంటనే ఆపాలి. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఇది కేవలం ప్రారంభం మాత్రమే పోరాటం మరింత తీవ్రత దాలుస్తుందని అన్నారు .ఆశ వర్కర్లను తక్కువగా అంచనా వేయకండి. ఆశాల న్యాయమైన డిమాండ్ లను వెంటనే నెరవేర్చమని పి ఆర్ టి యు డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానా, కొండ అనసూర్య, హైమావతి, నీలావతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

## మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు

## బొల్లెపల్లిలో ఏచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



భువనగిరి,రూరల్ మార్చ్ 31 సామాజిక తెలంగాణ
కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి,సాధ్యమని సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకా రంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ,గ్రామాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తున్నారని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖా బాబురావు అన్నారు.మంగళవారం భువనగిరి మండలపరిధిలోని బొల్లెపల్లి,గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఏచ్ఎండీఏ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి తోనే సాధ్యమ న్నారు.రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే పల్లెలే పట్టు కొమ్మలని అలాంటి పల్లెల్లో అభివృద్ధి పనులను పట్టించుకోకుండా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యం చేయడమే కాకుండా గత పది సంవత్సరాల నుండి కూడా గ్రామ పంచాయితీకి అరకొర నిధుల వలన అభివృద్ధి జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ద్వారా వచ్చిన డబ్బుల ద్వారానే గ్రామాలలో పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డమీద చంద్రకళ వీరస్వామి గౌడ్, రెడ్డి సంఘం అధ్యక్షులు జిట్టా కృష్ణా రెడ్డిరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల కొండల్,గుండు కిష్టయ్య,ఇంద్రమ్మ కమిటీ నెంబర్ మాద సత్యనా రాయణ,హనుమాన్ యూత్ అధ్యక్షులు బుంగపట్ల రమేష్, మాజీ వార్డ్ మెంబర్ బద్దం సంపత్ రెడ్డి, దాసరి బాల్ కుమార్,గడ్డమీద స్వామి,జిట్ట నర్సిరెడ్డి, పిన్నింటి వెంకటరెడ్డి అశోక్ రెడ్డి, గంగుల కిష్టయ్య పన్నీరు వెంకటేష్, దొడ్డి లలిత,దాసరి లక్ష్మమ్మ,వనం అండమ్మ,బుంగపట్ల పుష్పమ్మ,దొడ్డి మల్లమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

## దళిత ఎమ్మెల్యే కడియం కు కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి




సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ మార్చి 31. .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో మంగళవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ ప్రజాసేవకె అంకితమై ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై కేటీఆర్, హరీష్ రావులు చేసిన ఆరోపణలు సరికాదని పేర్కొన్నారు ప్రజాప్రతినిది ని రాజకీయపరంగా ఎదురుకోవాలని తప్ప కుటుంబ సభ్యులను ప్రజాక్షేత్రంలో తీసుకువచ్చి పైషచిక ఆనందం ప్రజల మెప్పు పొందలనే ఆలోచన నీచమైందని అన్నారు ప్రజలు గెలిపించింది ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తప్ప చట్టసభల్లో వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడం సరికాదు చిత్తశుద్ధిఉంటే ప్రజా సమస్యలపై చట్టసభలో చర్చించాలి తప్ప సిగ్గుమాలిన విమర్శలు చేయడం సిగ్గుచేటు పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఉపసంహారించుకోవాలి మాజీ మంత్రి సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి తన స్థాయికి మించి బి ఆర్ ఎస్ నాయకుల మెప్పుకోసం వారిని ప్రసన్నం చేసుకునేందుకు తన తండ్రి వయసులో వున్నా దళిత నాయకుడు పై వ్యాఖ్యలు చేయడం, సైగలు చేయడం సరైనకాదని పద్ధతి కాదు మార్చుకోకపోతే తీవ్ర పరిణమం ఎదురు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు ఈకార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి శివ సైదులు, సమీతి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వార్డు సభ్యులు కొలపిన్ని మానస మండల నాయకులు తూపూడి శ్రీను, షేక్ అబ్దుల్లా చప్పిడి సుబ్రహ్మణ్యం, బొజ్జ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు

# అమ్మాయి పల్లి గ్రామ అభివృద్ధికై గ్రామ సర్పంచ్ వార్డు బాట

**గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్**

**గ్రామ ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ
అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి కొరకై గ్రామ సర్పంచు కవిత ప్రభంజన్ గౌడ్, ఉప సర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ నాయకులు వార్డు బాట అనే పేరుతో వివిధ సమస్యల పరిష్కారానికి వార్డు బాట పేరుతో ముందుకు సాగారు. గ్రామంలో వీధి దీపాలు, సంబంధిత స్తంభాలు లేని చోట పరిశీలించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయుటకు, గ్రామంలో రోడ్లపై మురుగునీరు పారకుండా ఇంకుడు గుంతలపై అవగాహన, కల్పిస్తూ ప్రజలకు తెలియజేశారు. ప్రస్తుతము ఎండాకాల సమయాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామంలో ఏ ఇంటికి కూడా నీటి సమస్య ఉండకూడదని అమ్మాయిపల్లి గ్రామ







పొలిమేర దగ్గర ఉన్న మోటార్ కు చుట్టు పక్కల ఇళ్లకు నీటి కొరత ఉండొద్దని పైప్ లైన్ ద్వారా నీరు ఇళ్లకు వెళ్లేలా లైన్ కనెక్షన్ చేయించడం జరిగింది. అలాగే వార్డు బాటలో సమస్యలు పరిష్కరిస్తూ ఆపద ఉందంటే మీ వెన్నంటే ఉంటానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్, ముందుకు సాగుతున్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పోతుగంటి జగదీష్ ను పరామర్శించి గ్రామ సర్పంచు, మరియు ఉప సర్పంచ్, ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే అంగన్వాడి కేంద్రం దగ్గర పిల్లలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని అంగన్వాడీ టీచర్ కు సూచించడం జరిగింది. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణ పరిష్కారానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్, ఉపసర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి, వార్డు మెంబర్లు అల్లెనగౌడ్, మహేశ్వరమ్మ సత్య రెడ్డి, దర్గయ్య స్వేరో, పావని కవీందర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి నాయకులు సుకుమార్, బిట్టు, వెంకటేష్ నాయుడు, తారాచంద్ గౌడ్, పెద్దిరెడ్డి, రామదాసు, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# బిజెపి పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తానన్న తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక

**ఆహ్వానితులు గా నియమితుడైన. కాజీపేట లింగయ్య**



మార్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ లో గోదావరిఖనికి చెందిన మాజీ ఎమ్మెల్యే కాశీపేట లింగయ్య రాష్ట్ర కమిటీ లోకి స్థానం కల్పించినందుకు తను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర, భారతీయ జనత పార్టీ కమిటీ లో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన ది టైగర్ డేరింగ్ అండ్ డాషింగ్ డైనమిక్ లీడర్ ది గ్రేట్ . కాసిపేట. లింగన్న. జు॰శ.మీూా గారికి హార్థిక శుభాకాంక్షలు అన్నయ్య... మీరు భవిష్యత్ లో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ..

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రేషన్ డీలర్

**స్థానికులకు రేషన్ కోట కేటాయించాలని వినతి**



మందమర్రి, మార్చి 31:(సామాజిక తెలంగాణ):
మందమర్రి మండలశీలోని పల్లె, శంకర్ పల్లె,దుబ్బ పల్లె, తుర్కపల్లి ప్రజలు రేషన్ బియ్యం సరిగ్గా రాక ఇబ్బంది పడుతున్నారని గ్రామ ప్రజల తరపున మంగళవారం మండల తాహసిల్దార్ సతీష్ కుమార్ కి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందించారు.వారు మాట్లాడుతూ ఐదు గ్రామాల పేద ప్రజలు, రేషన్ బియ్యం పై జీవనం కొనసాగిస్తు ప్రజలు చాలా ఇబ్బందుల పాలు అవుతున్నారని,రేషన్ సరైన సమయంలో పోయక,రెండు మూడు రోజులు మాత్రమే పోస్తున్నారని,వారు ఇస్టారీతిగా వ్యవహరిస్తున్నారని,ఐదు గ్రామాల ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు, సరైన రీతిలో రేషన్ బియ్యం పోయక ఇబ్బందుల పాలవుతున్నామని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రేషన్ డీలర్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, స్థానికుడికి రేషన్ డీలర్ గా అప్పగించాలని,ఐదు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ నీలయ్య,లింగయ్య, షబ్బీర్,ఎర్ర రాజు, యువజన నాయకుడు రాయబారపు కిరణ్, తదితరులు ,పాల్గొన్నారు
.

# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 10,000 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది

**మండలాధ్యక్షుడు పిరునాకి నవీన్**

**మహిళా సాధికారత మహిళా ఎన్వవర్మెంట్ కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న సర్కార్ రేవంత్ రెడ్డి సర్కార్**

**సర్పంచ్ ఉప సర్పంచ్ లు**

**మణుగూరు డిపో పరిధిలో సుమారు 500 కోట్ల రూపాయల లబ్ధి మహిళలకు చేకూరింది. డిపో మేనేజర్ శ్యాంసుందర్**

సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ మార్చ్ 31
.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు కాంగ్రెస్ మండల మండల అధ్యక్షుడు పిరునాకి నవీన్ మాట్లాడుతు ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద తెలంగాణ రాష్ట్ర మహిళలకు పదివేల కోట్ల రూపాయల ఆదా జరిగిందని



అన్నారు. అలాగే సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన. మాధవరావు .ఉప సర్పంచ్ గాండ్ల. సురేష్ మాట్లాడుతు ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ మహిళా సాధికారికత మరియు మహిళా ఎన్వవర్మెంటుకు కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. డిపో మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతు మణుగూరు డిపో పరిధిలో మహిళలకు ఆర్టీసీ ప్రయాణం ద్వారా సుమారు 500 కోట్ల రూపాయల ఆదా జరిగిందని అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని తమ యొక్క ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి, గుండ్ల వెంకటేశ్వర్లు, బొజ్జా త్రిమూర్తులు, తూపూడి శ్రీనివాస్, వాసంశెట్టి వెంకట్రావు, సుబ్రహ్మణ్యం, ఎస్.కె చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ ప్రముఖులు ఎన్సీపీ ఎన్సైసీలో చేరిక - కీలక బాధ్యతల అప్పగింత




సామాజిక తెలంగాణ మార్చి 31 సరోజినాపురం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజినాపురం ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన పలువురు ప్రముఖులు పార్టీకి చేరడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్రపతి కార్యాలయంలో పనిచేసిన అనుభవం కలిగి, గౌరవ డా. ఏపీజే అబ్దుల్ కలాం స్మృతి ఇంటర్నేషనల్ సంస్థ నేషనల్ చైర్మన్ గా సేవలందిస్తున్న లిడా. సామ్యూల్ రెడ్డి,ని ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ రాష్ట్ర సలహాదారుగా నియమించడం జరిగింది.డా. సామ్యూల్ రెడ్డి అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, కంపెనీలతో సమన్వయం చేసుకొని యువతకు ఉచితంగా ఉపాధి అవకాశాలు అందించి, వారి జీవితాలకు భరోసా కల్పించిన సేవలను గుర్తించి, ఆయనకు పార్టీ తరఫున బాధ్యతలు అప్పగించారు. అదే విధంగా, డా. రఘువీర్ రెడ్డి మరియు టి. లలిత కుమారి లను ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్‌గా నియమిస్తూ అపాయింట్మెంట్ లెటర్లు అందజేయడం జరిగింది. వారికి ఈ అవకాశం ఇచ్చినందుకు ఎన్సీపీ పార్టీ అధ్యక్షురాలు మరియు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్, రాజ్యసభ ఎంపీ పార్థ్ పవార్. ఎన్వైసీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

# పదవి విరమణ చేసిన ఆడిటర్ చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించిన రాజ్ కుమార్



బషీర్ బాగ్, మార్చి 31 (సామాజిక తెలంగాణ):
ఆడిటర్ చల్లా వసంత చందర్‌శేఖర్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా ఆర్జెడిఎస్‌ఈ సోమిరెడ్డి, గౌరవ అతిథిగా హైదరాబాద్ డిఈవో రోహిణి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కే.ఆర్ రాజకుమార్ లు పదవి విరమణ సందర్భంగా గజమాలతో ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి జయంతి రెడ్డి, ఫెర్రస్ అహ్మద్, ప్రియదేవ్ ఠాకూర్, రమేష్, శ్రీనివాస్ శివ్ లక్ష్మి, సుగుణ రెడ్డి, ప్రవీణ, శ్రీకాంత్ హైమావతి, రాజేందర్, శ్రీకాంత్, హనీఫ్, సంతోష్, బసీర్, సరావతి, ఇమ్రాన్, సిపిరెడ్డి, వెంకటేష్, అజ్మత్, రాణి, శ్రీకాంత్, మంజు, జేమ్స్ శ్రీధర్ మధు, శేషిరత్న, అహ్మద్, ఫైయాజ్, రేణుక, నర్సింహ, గిరిజ, జాకీర్, స్వాతి, హేమావతి, సజ్జిద్, లావణ్య, కిరణ్ , దేవిప్రసాద్, మీర్జా, అనిల్, కృష్ణ, లక్ష్మీపతి, జాంబయ్య, చైతన్య, పవన్, ఖుషాల్ , పూర్ణిమ, పరమేష్, దామోదర్, శేషిలతమ్మ, శేషిలతమ్మ, పాల్గొన్నారు .

# క్రికెట్ బెట్టింగ్‌తో జీవితాలు నాశనమవుతాయి

**- ఎస్సై నంధీకర్ ధరూర్ మండలం**

జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మార్చి 31



ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో.. ధరూర్ మండలంలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ధరూర్ మండల ఎస్సై నందికర్ హెచ్చరించారు.మంగళవారం తమ పోలీస్ కార్యాలయం నుండి ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.ఈ సందర్భంగా ఎస్సై నందికర్ మాట్లాడుతూ....యువత, తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన పలు కీలక సూచనలు చేశారు.ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో బెట్టింగ్ కార్యకలాపాలు పెరిగే అవకాశముండటంతో మండల వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా గేమింగ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో యువత బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులవుతున్నారు,శ్రమించకుండా వచ్చే డబ్బు శాశ్వతం కాదని,అది భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందని హెచ్చరించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌ల వినియోగం,వారు ఉపయోగిస్తున్న యాప్‌లు,వారి పరిచయాలు వంటి అంశాలను గమనించాలని సూచించారు.క్రికెట్ ఒక వినదం మాత్రమేనని, దాన్ని జూదంగా మార్చి కుటుంబాలను ప్రమాదంలోకి నెట్టవద్దని అన్నారు. ఒక తప్పుడు నిర్ణయం యువత భవిష్యత్తును, తల్లిదండ్రుల ఆశలను దెబ్బతీస్తుందని హెచ్చరించారు.మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై నందికర్ పేర్కొన్నారు.

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
బుధవారం 1-4-2026

# కరీంనగర్ మానేరు వంతెన పై ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి




(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)మార్చి-31

కరీంనగర్ అల్గునూర్ మానేరు వంతెన పై మంగళ వారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాల ప్రకారం కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన కిషన్ (55) ద్విచక్ర వాహనంపై కరీంనగర్ లో ఉంటున్న తన కూతురు ఇంటికి బయలుదేరాడు. అల్గునూరు మానేరు వంతెన కు రాగానే వెనుక నుంచి వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టడంతో లారీ టైర్ల క్రింద పడటంతో లారీ అతన్ని కొద్ది దూరం దాకా ఈడ్చు కెళ్ళింది.అతను అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి ముగ్గురు అమ్మాయిలు,ఒక అబ్బాయి ఉన్నట్టు తెలుస్తోంది. సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. మానేరు వంతెన పై కాసేపు భారీగా ట్రాఫిక్ జామ్ కాగా ట్రాఫిక్ పోలీస్ లు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

# జిల్లా బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షురాలుగా తోట మంజుల రావు



మంచిర్యాల మార్చి 31: (సామాజిక తెలంగాణ):

మంచిర్యాల జిల్లా బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షురాలుగా పట్టణానికి చెందిన తోట మంజులరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం నిర్వహించిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఆమె జిల్లా బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షురాలు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మాదాపూర్ కు చెందిన తోట మంజులరావు,మెట్టినిల్లు మందమర్రి పట్టణంలో తన వైవాహిక జీవితాన్ని కొనసాగిస్తూ,జిల్లాలో న్యాయవాదిగా అడుగుపెట్టి,బార్ కౌన్సిల్ మహిళ రిప్రజెంటివ్ గా గతంలో రెండు సంవత్సరాలు పనిచేసి, అంచలంచెలుగా ఎదుగుతూ,నేడు బార్ కౌన్సిల్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికయింది. సుంకర (తోట) మంజుల రావు నియామకం పట్ల ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆమెను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మరిన్ని పదవులు స్వీకరించి,మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**చామకూర మల్లారెడ్డి**
**మాజీ మంత్రివర్యులు**
**మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు**



సామాజిక తెలంగాణ దినపత్రిక ఘట్కేసర్ మర్చి 31

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ లో అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించడం జరిగింది.అలాగే పిర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రీమ్ స్ట్రెంత్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమలలో మాజీ మేయర్లు జక్కా వెంకట్ రెడ్డి,బుచ్చి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ కార్పొరేషన్ ఎతీం పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**-కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్**



సామాజిక తెలంగాణ ప్రతినిధి :-

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం, గౌడ సంఘం ముఖ్య నాయకుల సమావేశం. బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ మాట్లాడుతూ.. ఏప్రిల్ రెండవ తేదీన భరతమాత ముద్దుబిడ్డ తొలి తెలంగాణ బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి లోని కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న పాపన్న గౌడ్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ యొక్క వర్ధంతి కార్యక్రమానికి జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరవుతున్నారు. జిల్లాలోని గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు, బహుజన నాయకులు, సామాజిక సంఘాల నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గౌడ సంఘం జిల్లానాయకులు సంగమేశ్వర్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ , కవి రచయిత ఉమ్మన్న గారి కృష్ణ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యాద గౌడ్, జిల్లా నాయకులు ప్రతాప్ గౌడ్, వెంకటేశం గౌడ్, చెన్నాగౌడ్ సత్య గౌడ్ , మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు







**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్లగొండ బ్యూరో, మార్చి 31 /సామాజిక తెలంగాణ/

ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో పదివేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా ప్రయాణించిన మహిళలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లాలో మహిళల కు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని,మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలోనే సుమారు రూ.340 కోట్ల వరకు ఆదా జరగడం విశేషమని అన్నారు.ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు.ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక



సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని,బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు.అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని,మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు.ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. త్వరలో అమలు కానున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.జిల్లా మంత్రి చొరవతో ప్రజాప్రతినిధులందరూ కలిసి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ.10 వేల కోట్ల ఆదా సాధించారని చెప్పారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ.5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు.ఆర్టీసీ సదుపాయాల మెరుగుదల కోసం మంత్రి అవసరమైన ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు.అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే నలుగురు మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రయాణికురాలు కల్పన మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి. జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,సిడిపిఓ హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిపో మేనేజర్ రమణ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# దొంగతనాన్ని అడ్డుకున్న మహిళా ఉద్యోగురాలు

**జీఎం ఎన్. రాధాకృష్ణ ప్రశంసలు**

మందమర్రి, మార్చి 31, (సామాజిక తెలంగాణ)

సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడటంలో అప్రమత్తత, నిజాయితీ ప్రదర్శించిన మహిళా కార్మికురాలు ఎం. శ్రీలత ప్రశంసలు అందుకున్నారు. మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ (కేకే ఓసి) బేస్ వర్క్‌షాప్‌లో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆమె సమయస్ఫూర్తితో దొంగతనాన్ని అడ్డుకోవడం విశేషం. వివరాల ప్రకారం, మంగళవారం మొదటి షిఫ్ట్‌లో విధుల్లో ఉన్న సమయంలో వర్క్‌షాప్‌లోని విలువైన సామాగ్రిని అదే గనిలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి అక్రమంగా తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు శ్రీలత గమనించారు. వెంటనే అప్రమత్తంగా వ్యవహరించి, సదరు వ్యక్తిని పట్టుకొని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో సంస్థ ఆస్తి చోరీకి గురికాకుండా నిలిచింది. శ్రీలత చూపిన



ధైర్యసాహసం, బాధ్యతాయుత వైఖరిని గుర్తించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మంగళవారం తన కార్యాలయంలో ఆమెకు ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, సంస్థ పట్ల అంకితభావంతో పనిచేసే ఇలాంటి కార్మికులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. విధుల్లో అప్రమత్తంగా ఉండి సంస్థ ఆస్తులను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి సహా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**






**నల్లగొండ బ్యూరో, మార్చి 31 /సామాజిక తెలంగాణ/**
మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.ఏప్రిల్ నెలలో నిర్వహించుకోనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో ఏర్పాట్ల చేయమై మంగళవారం ఉదయాదిత్య భవన్లో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహనీయుల జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకొని ఆయా వర్గాల అభివృద్ధి ,సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయా వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి లాంటి ఉత్సవాలను గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు నిర్వహించేందుకు సర్క్యులర్ జారీ చేస్తామని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు మహనీయుల చరిత్రను తెలియజేసేలా సందేశాలు ఏర్పాటు చేస్తామని, మహనీయుల జయంతి వేడుకల రోజున వివిధ పథకాల కింద లబ్ధిదారులకు వాటి ఫలితాలను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అవసరమైతే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామన్నారు .అంతకుముందు ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే జయంతుల సందర్భంగా గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలకు జిల్లా అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని, జయంతుల సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు ఇతర ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదన కలెక్టర్ కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పి రమేష్, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి హాజరు కాగా, విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, సంఘాల ప్రతినిధులు మాట్లాడారు.

# ఇంటి నిర్మాణం పనులలో గాయపడిన వృద్దుడు.

**వెంటనే స్పందించిన 108 సిబ్బంది.**





**నకిరేకల్ మార్చి 31 సామాజిక తెలంగాణ దినపత్రిక**
ఈరోజుకంచనపల్లి గ్రామంలో ఇంటి నిర్మాణ పనులలో బాగంగా ఇనుప స్టాండ్ జారీ తల మీద పడడంతో బిక్షమయ్య వ.60. అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న నల్గొండ 108 సిబ్బంది ఎంపీటీ రాధా ప్లాట్. ఆజాద్ లు బాదితుడికి ప్రథమ చికిత్స అందిస్తూ నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అధికారులు ఎమ్మటే స్పందించారు


# ఏన్కూరులో మద్యం వ్యాపారం జోరుగా శంకర్ దాదా లిక్కర్ సిండికేట్ మాఫియా

**ఏన్కూర్ (ప్రతినిధి జెనరేష్) ఏప్రిల్ 01 (సామాజిక తెలంగాణ న్యూస్) :**
ఏన్కూర్ మండలంలో మద్యం వ్యాపారం చేయుటకు ముందుగా ఆ యా గ్రామ పంచాయతీల గ్రామ సభల ద్వారా తీర్మానం పొందాల. ఇది భారత రాజ్యాంగం నిర్దేశించిన 5 వ షెడ్యూల్ మరియు ఆర్టికల్ 243–గా ప్రకారం తప్పనిసరి అని గమనించాలి. ఈ చట్టాలు చిత్తశుద్ధితో అమలు అవుతున్నాయా లేదా అనే పరిశీలన కోసం సమాచార హక్కు చట్టం 2005 ద్వారా గ్రామ సభ తీర్మానం చేసిన ధృవీకరణ పత్రాలను కోరుట జరిగినది. కానీ సంబంధిత అధికారుల నుండి ఎలాంటి స్పందన రాలేదు. మండలంలో గ్రామ సభ ల తీర్మానాలు లేకుండ మద్యం అక్రమ వ్యాపారాలు సాగుతున్నాయి అని అర్థం అవుతున్నది. దీనిపై జిల్లా కలెక్టర్ గారికి ప్రజావానిలో పిర్యాదు చేయబడింది. వారు స్పందించి తగిన విచారణకు ఆదేశించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ఎలాంటి సివిల్ కాంట్రాక్ట చేయాలన్న, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నా ఆ గ్రామ ప్రజలను భాగస్వామ్యం చేయుటకు ముందుగా గ్రామ సభ తీర్మానం తప్పకుండ చేయాలి. కానీ ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులకు , ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి లేక గిరిజన నిధుల మళ్లించినా పట్టించుకోక రాజ్యాంగం ఇచ్చిన చట్టాలను సరైన రీతిలో అమలు చేయక నేటికి మనకు స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నా నేటికి గిరిజన ప్రాంతాలు సంపూర్ణ అభివృద్దిని పొందలేకపోతునాయి. గ్రామపంచాయతీలలో గ్రామ సభలో నిర్వహించకుండానే గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేసినట్టుగా నకిలీ తీర్మానాలు ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు న్యాయం కోసం ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించుటకు కూడా సిద్ధం అంటున్న ప్రజలు

**ఏన్కూర్ లో శంకర్ దాదా లిక్కర్ మాఫియా**
ఏన్కూర్ మండలంలో లిక్కర్ మాఫియా యదేచ్ఛగా చెలరేగుతుంటే అధికారులు పట్టనట్టుగా తమ పనులు తాము చేసుకుంటూ ఎరగనట్టు ఆ సైలెంట్ గా ఎవరి ఫార్మాలిటీస్ వాళ్ళకకే ఉంటుంది అని లిక్కర్ కేటుగాళ్లకు హద్దు అదుపు లేకుండా లక్షలాది కొలదిగా బెల్ట్ షాపుల దందాతో సిండికేట్ మాఫియా రెచ్చిపోతుంది అసలు గవర్నమెంట్ టెండర్లు వేసి ఓన్లీ ఎవరి పేరు మీద వస్తే వాళ్లు అమ్ముకోవాలి ఒక్కొక్క పేరు మీద ఐదు ఆరుగురు భాగస్వాములు కలిపి చీట్లు వేస్తే ఎవరి ఒక్కరూకు వచ్చిన అందులో మొత్తం సిండికేట్ గా ఏర్పడి గవర్నమెంట్ పంపించే బ్రాండెడ్ లిక్కర్ బెల్టు షాపులకు ఎక్కువ రేట్లకు అందిస్తూ వైన్స్ షాపులో మాత్రం స్పిరిట్ కలిపినటువంటి నకిలీ లిక్కర్లు దొరుకుతుంటాయి పొద్దున మొత్తం పని










చేసినటువంటి కూలి దారులు వాళ్లకు మాత్రం స్పిరీట్ కలిపిన రకరకాల కొత్త పేరుతో కోటర్లు పుట్టుకొస్తున్నాయి అవి తాగినటువంటి మనుషులు కిడ్నీలు లివర్ ఫీల్ అవ్వడం ఒంట్లో ఉన్నటువంటి ఆర్గాన్స్ దెబ్బతిని సంవత్సరంలో కొన్ని వేల మంది గ్రామాలలో చచ్చిపోతున్నటువంటి పరిస్థితి ఏర్పడుతుందినీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బెల్ట్ షాపులకు వెళితే ఎన్నో సంవత్సరాల నుంచి గవర్నమెంట్ ఏర్పాటు చేస్తున్న బ్రాండ్ లిక్కర్లు మరియు బీర్లు కింగ్ఫిషర్ ఇంకా కొన్ని రకాల బీర్లు మాత్రం బార్ షాపులలో దొరకవు కానీ బెల్ట్ షాపులకు వెళితే గవర్నమెంట్ కొన్ని సంవత్సరాల నుంచి సప్లై చేసే బ్రాండ్లు మాత్రం అద్భుతంగా దొరుకుతాయి సామాన్యుడు వాటిని కొని తాగలేని పరిస్థితి 500 పెడితే రెండు బీర్లు రెండు కోటర్లు రోజంతా పనిచేసే కార్మికులకు వచ్చేది 500 నుంచి 800 రూపాయలు 500 రూపాయలు ముందుకే పోతే సామాన్యుల పేదల పరిస్థితి ఏమిటి? ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి కనీసం పేదరికానికి దిగువుగా జీవిస్తున్న ప్రజలు పరిస్థితి ఏమిటి? దారిద్రరేఖకు దిగుగా జీవిస్తున్న ప్రజలు మాత్రం కుటుంబాలను కోల్పోతూ తండ్రులను కోల్పోతూ మద్యం వలన యువత విచ్చలవిడిగా తాగుతూ చెడిపోతున్నారు ఎన్నో అరాచకాలు జరుగుతున్నాయి ఊరిలో ప్రతి గల్లీకి ఒక బెల్ట్ షాపుల తో దందా విచ్చలవిడిగా చెలరేగుతున్నాయి దీనంతటికీ కారణం సిండికేట్ వ్యవస్థ సిండికేట్ మాఫియా ఈ మాఫియా పై అధికారులు చర్యలు తీసుకుని ఓన్లీ వైన్ షాపులు బార్ షాపులలో మాత్రమే ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల నుంచి అందించే అన్ని బ్రాండ్లు లిక్కర్లు సామాన్యులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేటుకి వాటిని అమ్మాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**సిండికేట్ వ్యవస్థకు రూపకర్తగా ఏ వైన్ షాప్ కి వెళ్లి అడిగిన శంకర్ ది అంటున్న సిబ్బంది**
ఏనుకూరు మండలం లో పక్కన ఉన్న మండలాలలో అన్ని బార్ షాపులు నావే అంటూ సిండికేట్ వ్యవస్థగా రూపొందించి బెల్ట్ షాపులు దందాను యదేచ్ఛగా పెంచి పోషిస్తున్నటువంటి సిండికేట్ మాఫియా పై ఎక్సైజ్ అధికారులు ఉక్కు పాదం మోపాలని ప్రజలు ఆరోపిస్తున్నారు గ్రామాలలో వీధికి ఒక రెండు మూడు బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి వైన్స్ షాపులో కస్టమర్ ఒకే రేటు ఉంటుంది సిండికేట్ లో ఒక రేటు ఉంటుంది బెల్ట్ షాపులకు ఒక రేటు ఇలా తమ ఇష్టం వచ్చినట్టుగా సిండికేట్ వ్యవస్థను రూపొందించుకొని బెల్ట్ షాపులకు విక్రయిస్తూ అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నటువంటి సిండికేట్ మాఫియా పై ఉక్కు పాదం మోపి ఆ వ్యవస్థ నుంచి సామాన్య ప్రజలు అధిక రేట్లతో మద్యమును కొనుగోలు చేసి తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి కాబట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టుగా ప్రభుత్వం నిర్ణయించిన రేటుకి మద్యం అమ్ముతూ ప్రజలకు సహకరించాలని మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలు తమ బాధలను వ్యక్తపరుస్తున్నారు సిండికేట్ వ్యవస్థను తీసివేసి లాటరీ లో ఎవరికైతే వైన్ షాపులు కలిసాయో ఎవరి పేరు మీద అయితే వైన్ షాపులు వచ్చాయో వాళ్ళు మాత్రమే నేరుగా డైరెక్ట్ గా ప్రజలకు లిక్కర్ను అమ్మాలని సిండికేట్ వ్యవస్థను తీసివేయాలని ప్రభుత్వం పంపే ప్రతి బ్రాండ్ కూడా అన్ని బ్రాండ్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**బినామీ ఆస్తులకు రూపకర్తగా లిక్కర్ దాదా**
లిక్కర్ దాదా మాఫియాకు బినామీ ఆస్తులు ఉండటం విశేషం దినాన్ని ఆస్తి నేరం ప్రొహిబిషన్ ఆఫ్ బినామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్ యాక్ట్ 1988 ప్రకారం ఈ చట్టంలో తీసుకువచ్చింది గవర్నమెంట్ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలు నల్లధనాన్ని అరికట్టడానికి పన్ను ఎగవేత ఆపడానికి అక్రమంగా దాచిన ఆస్తులను బయటికి తీయడానికి ఈ చట్టం చేయడం జరిగింది ఎవరైనా సరే బినామీ ఆస్తులతో ఉంటే వారిపై ఈ చట్టం వర్తిస్తుంది వారిపై లీగల్ యాక్షన్స్ కూడా ఉంటాయని ప్రజలు ఆరోపిస్తున్నారు బినామీ పేర్లతో కోట్ల ఆస్తులు సంపాదించుకుంటున్నారు అక్రమ దారులపై డబ్బు ఒకరిది అయితే పేరు వేరే వాడిది లాభం పొందేవాడు పెట్టుబడిదారుడు అంటే ఆస్తి ఒకరి పేరు మీద ఉండి దానికి డబ్బు పెట్టి లాభం పొందే వారు వేరొకరు అదే బినామీ ఆస్తి ఈ చట్టం ప్రకారం దినాన్ని ఆస్తులను అధికారులకు తెలియజేస్తే కోటి వరకు రివార్డు ఉంటుందని చట్టం తెలియజేస్తుంది ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు


# లబ్ధిదారులకు చెక్కులు అందించిన పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి




**గండీడ్, మార్చి 31(సామాజిక తెలంగాణ)**
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్హులైన వారికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులు మరియు సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి చెక్కులను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అవసరంలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.గండీడ్ మండల నాయకులు లబ్బిదారులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ పట్టాలతో ఇతరుల భూముల పై బ్యాంకుల నుండి మాటిగేషన్ లోను

**లక్షల రూపాయలు పొందుతున్న భూ మాఫియా రియల్ ఎస్టేట్ బ్రోకర్స్. సహకరిస్తున్న బ్యాంకు సిబ్బంది..**


నోటీస్

**నకిరేకల్ మార్చి 31 సామాజిక తెలంగాణ**
సూర్యాపేట లోని కెనరా బ్యాంక్, బాలెంల రోడ్డు బ్రాంచ్ యందు ఊటుకూరు గ్రామానికి చెందిన కొంతమంది ...అక్రమ పట్టాలు చేయించుకుని భూమిలో కబ్జాలో లేకుండా భూమిపై మాటిగేషన్ లోన్ ద్వారా లక్షల రూపాయలు తెచ్చుకున్న సంఘటన... తద్వారా ప్రభుత్వాన్ని, బ్యాంకులను మోసం చేస్తూనే ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు..మరియు దీనికి బ్యాంకు అధికారులు ఎలాంటి క్షేత్రస్థాయి పరిశీల లేకుండానే పట్టా తో మాటిగేషన్ చేసి లోను ఇచ్చినటువంటి సంఘటన. అట్టి వ్యక్తి భూపట్టాపై వివిధ కోర్టులలో భూమిపైన కేసులు ఉన్నా కూడా పట్టించుకోకుండా లక్షల రూపాయలు లోన్లుగా ఇచ్చారని తెలుస్తుంది......నిజంగా భూమి కబ్జా ఉన్న రైతులకు మాత్రం నెలల తరబడి తిప్పించుకునే బ్యాంకు అధికారులు ఇలాంటి వారికి మాత్రం ఎలాంటి వెరిఫికేషన్ లేకుండానే లక్షల రూపాయలు లోన్లుగా ఇస్తున్నారు..... ఇందులో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే యొక్క సోదరులు ఈ వ్యవహారంలో ప్రముఖ పాత్ర పోషించారని సమాచారం.మరియు ఊటుకూరు గ్రామంలో అక్రమ పట్టాలు పొంది , అసలు హక్కుదారులు యజమానులపై అక్రమ కేసులు బనాయించడానికి అదే అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే సోదరులు చాలా తీవ్రంగా ప్రయత్నించారు... అధికారుల వద్ద మేము ఫలానా ఎమ్మెల్యే అన్నలమని చెబుతూ అమాయకులపై కేసులు పెట్టడానికి ఒత్తిడి తీసుకువస్తున్నారు... ఇట్టి వ్యవహారం ఎమ్మెల్యే కి తెలిసి జరుగుతుందా... తెలియకుండా జరుగుతుందా అనే విషయం విచారించి ఇట్టి పనులు జరగకుండా కట్టడి చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యే గారైన అతనిపైనే ఉన్నదని, ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసి, ప్రజలలో రాజకీయ నాయకులపై విశ్వాసాన్ని కలిగించాలని తెలియజేస్తున్నాము.

## దండు శ్రీను చాలువతో సత్కరించిన ప్రభుత్వ విప్ వీరేశం





**నకిరేకల్ మార్చి 31 సామాజిక తెలంగాణ దినపత్రిక నకరికల్లు** నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ కమిషనర్ గా తన బాధ్యతలను స్వీకరించి నేడు పదవి విరమణ కార్యక్రమంలో దండు శ్రీను ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శ్రీను శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా దండు శ్రీను ఆయన జీవితం భవిష్యత్తు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

## నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్**



**నల్లగొండ బ్యూరో, మార్చి 31/సామాజిక తెలంగాణ/**
నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన తిప్పర్తి మండలం, దుప్పలపల్లి రైతు వేదికలో వ్యవసాయ అధికారులకుద్దేశించి నానో ఎరువుల వినియోగం ద్వారా సుస్థిర వ్యయవసాయాన్ని ప్రోత్సహించడంపై నిర్వహించిన సాంకేతిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ,డ్రోన్ సాంకేతికత ద్వారా నానో యూరియాను సమర్థవంతంగా ఉపయోగించి పంట దిగుబడులను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026 వానాకాలం సాగుకు రైతులను ముందునుండే సన్నద్ధం చేయాలన్నారు.రైతులు సన్న రకం వరి పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు.వానకాలం సీజన్‌లో వ్యవసాయ యంత్రాల వినియోగాన్ని పెంచేందుకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను రైతులకు వివరించి వేరుశనగ, పెసలు మినుములు వంటి పంటలను ప్రోత్సహించాలని చెప్పారు.అదేవిధంగా రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించి స్వీట్ ఆరెంజ్, మలబార్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేయించాలన్నారు . రైతులు పత్తి సాగుపై దృష్టి పెట్టేలా చూడాలని, నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోకుండా ఒరిజినల్ విత్తనాలు మాత్రమే రైతులకు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేసి రైతులకు ఇబ్బందికలగకుండా చూడాలన్నారు .అలాగే జిల్లాకు కేటాయించిన సుమారు 10 వేల సాయిల్ హెల్త్ కార్డులు త్వరితగతిన రైతులకు అందజేయాలని, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని సూచించారు .రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు, ఆర్గానిక్ సాగు వైపు మళ్లి అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, తిప్పర్తి మండల ఏఈ ఓ సన్నీ రాజ్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## మూడు నెలల రేషన్ సరఫరాకు సర్వం సిద్ధం

**- ఐజ మండల తహసిల్దార్ జ్యోతి**



**సామాజిక తెలంగాణ పత్రిక మార్చి 31**
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం తాసిల్దార్ ఆఫీస్ దగ్గర డీలర్ల సమావేశం ఏర్పాటు చేసి త్రిబుల్ రైస్ అనగా ఏప్రిల్ మే జూన్ 2026 మాసాలకు సంబంధించిన మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది .అయిజ మండలంలో ఏ ఎఫ్ ఎస్ సి కార్డ్స్ 1460. ఎఫ్ ఎస్ సి కార్డ్స్ 25697 కార్డ్స్ కు మూడు నెలలకు గాను బియ్యం సుమారుగా 18782-76 కేజి ల చౌక ధర దుకాణాలకు దిగుమతి చేయడం జరుగుతున్నది . అంతే కాకుండా రేపు ఒకటి నాలుగు 2026 నుండి 30-4 -2026 వరకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది .కావున కార్డు వినియోగదారులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తాసిల్దార్ మేడం ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన - డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం






**రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత గమ్యాన్ని చేరుకోండి.**
**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**





**నల్గొండ బ్యూరో మార్చి 31 /సామాజిక తెలంగాణ/**
రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా కొండ మల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా కొండమల్ల పల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించబడినవి. వాహనం నడిపే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉండటం అత్యంత ముఖ్యమని దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్ల కంటి చూపును పరీక్షించారు. దూరం మరియు సమీప చూపు (ఎఱంఉశీఅ ు్వర్), కలర్ విజన్ పరీక్ష, కంటి ఒత్తిడి (జువవ ూతీవంంబతీవ) పరీక్షలు నిర్వహించారు. రాత్రి సమయంలో వాహనం నడిపే డ్రైవర్లకు ప్రత్యేకంగా నైట్ విజన్ సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, "డ్రైవర్‌కు కంటి చూపు సరిగా లేకపోతే అది ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుంది. ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో ఒకసారి అయినా కంటి పరీక్ష చేయించుకోవాలని అన్నారు.ఇది తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య" అని పేర్కొన్నారు.ఈ ఉచిత నేత్ర పరీక్షల శిబిరానికి భారీ సంఖ్యలో ఆటో, లారీ, ట్రాక్టర్ మరియు ఇతర వాహనదారులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు.రోడ్డు భద్రతలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారణ గురించి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలను పైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు.నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.డ్రైవర్లు ప్రయాణానికి ముందు వాహనాల సాంకేతిక పరిస్థితిని తనిఖీ చేయాలని, అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలి అని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.అలాగే రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన వ్యక్తులను ప్రాథమిక చికిత్స నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు డాక్టర్లు ద్వారా సీపీఆర్ పైన అవగాహనా కల్పించడం జరిగింది.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,రోడ్డు వెంట ఉన్న ప్రతి గ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి వారి సూచనలు సలహాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేస్తున్నామని,"సురక్షిత ప్రయాణం -- సంతోషకర గమ్యం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, కొండ మల్లేపల్లి సీఐ నవీన్ కుమార్,ఎస్సై రమేష్, డిటిఆర్బి రిటైర్ సీఐ అంజయ్య,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది,వైద్య బృందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు పాల్గొన్నారు.

# చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్








**నల్గొండ బ్యూరో మార్చ్ 31 /సామాజిక తెలంగాణ/**
ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి .. దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్, ఎస్.హెచ్.ఓ గది తదితర విభాగాలను జిల్లా ఎస్పీ పరిశీలించి,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న మరియు నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి, చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు.గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించాంపోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించి, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్ మరియు డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే, అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్.ఐ రామూర్తి, మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.